

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 12 జూలై 2024 14పేజీలు


## సీజనల్ వ్యాధులతో తస్మాత్ జాగ్రత్త..!

- ఈగలు, దోమల విజృంభన
- డెంగీ, మలేరియా, విష జ్వరాలు ప్రబలే ప్రమాదం
- పరిశుభ్రత తోనే వ్యాధుల నివారణ





**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

వర్షాకాలం వచ్చిందంటే చాలు ఈగలు, దోమలు వ్యాప్తి చెంది మలేరియా, డెంగీ, వైరల్ ఫీవర్, అంటూ వ్యాధులు చేరవేగంగా విస్తరిస్తాయి, కలుషిత నీటి వల్ల డయేరియా, అతిసారం వంటి వ్యాధులు విస్తృతంగా వస్తాయి, దీనికి తోడు దోమ కాటు వల్ల మలేరియా, డెంగి, చికెన్ గున్యా తదితర విషజ్వరాలు విజృంభిస్తాయి. ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. 2లో..



## వామ్మో ఈ మూల మలుపులు యమపురికే దారి

- ఈ మూల మలుపుల వద్ద ఎదురుగా వస్తే గాని గుర్తుపట్టని పరిస్థితి
- మూల మలుపుల వద్ద తరచుగా ప్రమాదాలు
- ఏర్పాటు చేయని సూచిక బోర్డులు 2లో..

**సూర్య కోరుట్ల రూరల్**



## ఈసారైనా సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ ను తీసుకురండి

- కేంద్రమంత్రి బండి సంజయ్‌కి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కోరారు. ఈ మేరకు గురువారం ఆయన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ (మిగతా 2లో)



## శ్రీవారిని దర్శించుకున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తన పుట్టిన రోజు సందర్భంగా గురువారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్,ఆయన కుటుంబ సభ్యులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.



## కాకరకాయల మాలల అలంకరణలో దుర్గాభవానీ అమ్మవారు

2లో..



## గంజాయి తరలిస్తున్న అంతర్ రాష్ట్ర ముఠా అరెస్ట్

- 6.03 కిలోల గంజాయి స్వాదీనం
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

8లో..

**సూర్య జగిత్యాల**





## అధికారులు సమన్వయంతో రైల్వే లైన్ పనులు సకాలంలో పూర్తి చేయాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల**

కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సకాలంలో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. భూ సేకరణ, రైల్వే లైన్ పనులు, ఇతర అంశాలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల (మిగతా 2లో)


సూర్య దిన పత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు







మహమ్మద్ అఫ్జల్

ఉద్యమకారుడు

BRSY మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

రాష్ట్ర కార్యదర్శి కేసీఆర్ సేవాదళం

BRS కార్పొరేటర్ పోటీదారుడు

BRS ముకరాంపుర అధ్యక్షుడు

# కేటీఆర్....నేతన్నలు ఇన్నాళ్లకు గుర్తొచ్చారా?..

**-10 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించినప్పుడు మీరే కదా?**
**- టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బండి సంజయ్ కౌంటర్**
**-మీ హయాం నుండి నేతన్నల ఆకలి చావులు కొనసాగుతూనే ఉన్నాయి కదా..**
**-మీరెందుకు నేతన్నలను సంక్షోభం నుండి గట్టెక్కించలేకపోయారు?**
**-'బతుకమ్మ' బకాయిలు చెల్లించకుండా పవర్ లూం సంస్థలు మూతపడేలా చేసింది మీరే కదా?**
**-ప్రధానమంత్రి తెలంగాణకు మెగా టెక్స్ టైల్ పార్క్ ను ప్రకటించినప్పుడు... మీకు సిరిసిల్ల గుర్తుకు రాలేదా?**
**-సిరిసిల్ల నేతన్నలను సంక్షోభం నుండి గట్టెక్కించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తా..**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు చేయించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాసిన లేఖకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. గురువారం ఆయన ఒక బహిరంగ లేఖ విడుదల చేస్తూ, కేటీఆర్ లేవనెత్తిన అంశాలకు సమాధానం ఇచ్చారు. ఇన్నాళ్లకైనా కేటీఆర్ సిరిసిల్ల నేతన్నల సమస్యలను గుర్తించినందుకు సంతోషం అన్న బండి సంజయ్, రాష్ట్రంలో పదేళ్లు మీరే అధికారంలో ఉన్నారు కదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో కేటీఆర్ డిఫ్యాక్టో సీఎం గా వ్యవహరించడంతోపాటు, 15 ఏళ్లుగా సిరిసిల్లకు ప్రాతినిధ్యం వహించిన విషయాన్ని గుర్తు చేశారు. 15 ఏళ్ల కేటీఆర్ హయాంలో సిరిసిల్లలో నేతన్నల ఆకలిచావులు కొనసాగాయని, నాటి నుండి నేతన్నలు సంక్షోభంలోనే కొట్టుమిట్టాడుతున్నారన్నారు.ఆ నేతన్నల కోసం కేటీఆర్ చేసిందేమిటని ప్రశ్నించారు.బతుకమ్మ ఆర్డర్లిచ్చి బకాయిలు కూడా చెల్లించకుండా పవర్ లూం సంస్థలు మూతపడేలా చేసింది మీరు కాదా? యార్న్ కొనుగోలు పేరుతో దోపిడీకి తెరలేపింది మీరు కాదా? కరెంట్ సబ్సిడీలను బంద్ చేసి పవర్ లూం సంస్థల ఉసురు తీసింది మీరు కాదా? అంటూ పలు ప్రశ్నలతో బిఆర్ఎస్ సర్కార్లో జరిగిన ఉదంతాలను తన లేఖలో బండి సంజయ్ ప్రస్తావించారు.రాష్ట్రంలోని చేనేత కార్మికుల కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మెగా టెక్స్టైల్ పార్కును మంజూరు చేస్తే ఆ పార్కును వరంగల్ కు తరలించింది బిఆర్ఎస్ హయాంలోనే అన్న సంగతి మర్చిపోయారా? అని ప్రశ్నించారు. ఆనాడు అధికారంలో ఉన్న కేటీఆర్ సిరిసిల్లలో మెగా టెక్స్ టైల్ పార్క్ ను ఎందుకు ఏర్పాటు చేయించలేకపోయారో చెప్పాలన్నారు. అప్పుడే బిఆర్ఎస్ ప్రభుత్వం సహకరించి ఉంటే సిరిసిల్లలో మెగా పవర్ లూం పార్క్ ఎప్పుడో ఏర్పాటయ్యేదని బండి సంజయ్ వెల్లడించారు.నాటి రాష్ట్ర పాలకుల వైఫల్యంవల్లే నేడు నేతన్నలు సంక్షోభంలో ఉన్నారని ఒప్పుకున్నందుకు సంతోషమన్న బండి సంజయ్, సిరిసిల్ల నేతన్నలను సంక్షోభం నుండి గట్టెక్కేందుకు కేంద్ర మంత్రిగా, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా నా శాయశక్తులా ప్రయత్నిస్తానన్నారు. ఈ ప్రాంత ఎంపీగా నేతన్నల కష్టాలను తీర్చడం తన బాధ్యత అని బండి సంజయ్ పేర్కొన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ 53వ జన్మదినోత్సవం సందర్భంగా 53 యూనిట్ల రక్తదానం

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ 53 వ దినోత్సవం సందర్భంగా 53 యూనిట్ల రక్తదానం సేకరణ కార్య క్రమాన్ని విజయవంతంగా చేపట్టారు. .పార్లమెంటు కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం లో బిజెపి నాయకులు కార్యకర్తలు రక్తదానం చేశారు. అలాగే శివ థియేటర్ ఓల్డ్ లేబర్ అడ్డలో ఉదయం ఎనిమి ది గంటలకు అల్పహారాన్ని , మధ్యాహ్నం ఒంటిగంటకు తీగలగుట్టపల్లి ఆరెపల్లి వద్ద అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. కారకాన గడ్డలోని వృద్ధాశ్రమంలో , మాతా శిశు కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు పండ్లు ,బ్రెడ్ ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కటకం లోకేష్, మహ్మద్ ముజీవ్, దురుషెట్టి సంపత్, ఉప్పారాపెల్లి శ్రీనివాస్,నాగసముద్రల ప్రవీణ్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఇట్టి కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు బస సత్యనారాయణ గారు, జిల్లా నాయకులు తల్లపెల్లి శ్రీనివాస్ , కరండ్ల మధు,చిట్టి బాబు, కార్పొరేటర్ రాపర్తి విజయ, బండ సుమ, రాపర్తి ప్రసాద్,బండ రమణ రెడ్డి,దాసరి రమణ రెడ్డి,గాజుల స్వప్న, గాయత్రి, సుధ విష్ణవి, గాజుల సునీత ,వారాల జ్యోతి, మొండన్న, నాంపల్లి శ్రీనివాస్ ,కొడిత్యాల సురేష్ ,పొన్నాల రాము, మోతే గంగా రెడ్డి, సంతోష్, అనుముల సంపత్ , రాము, హరీష్ , శారత్ , అజయ్ , అక్షయ్, భారత్, అరవింద్ , సాయినాథ్ , కంఠకర్, సన్నీ ,యువమోర్చ నాయకులు అశోక్ , ప్రసన్న ,అనిల్ , ఆనంద్ , రాజేష్ , చడ ఆనంద్ , ఆదిత్య, రోహన్ , నిఖిల్ , రాజు , లడ్డు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంచార్జీ ఏజీపీగా గుర్రం శ్రీనివాస్ గౌడ్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జీ కోర్టు, జూనియర్ సివిల్ జడ్జీ కోర్టులకు ఇంచార్జీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా గుర్రం శ్రీనివాస్ గౌడ్ ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. శంకరపట్నం మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ గతంలో రెండు పర్యాయాలు ఏజీపీ గా పనిచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు.

## నర్సింగాపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలోని నర్సింగాపూర్ గ్రామంలో హరిహర క్షేత్ర పోషక సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో నర్సింగాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు హరిహర క్షేత్ర ఫౌండేషన్ సభ్యులు మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కట్కూరి దేవేందర్ రెడ్డి, ట్రస్ట్, వాత్సల్య పిల్లల ఆసుపత్రి తరుపున సామాజిక బాధ్యత భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులకు దీర్ఘకాల వ్యాధులపై అవగాహనతో పాటు పలు సమస్యలపై అడిగి తెలుసుకుని వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ను గ్రామ ప్రజలు, విద్యార్థిని తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, గ్రామ ప్రజలు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం త్రాగు నీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత

**-మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ**

**సూర్య, చొప్పదండి**



పారిశుధ్య నిర్వహణ, త్రాగు నీటి సంఫరా తదితర పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ అన్నారు. మున్సిపల్ సర్వ సభ్య సమావేశం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో పారిశుధ్యం పనులు, క్లోరినేషన్, త్రాగు నీరు సరఫరా,పారిశుధ్య వాహనాలు మరమ్మతు, బోర్లు మరమ్మతు తదితర తీర్మానాలు చేశారు. అలాగే 15 వ ఆర్థిక సంఘం నిధులతో అన్ని వార్డులలో 13 లక్షల రూపాయలతో నూతన పైపు లైన్ల నిర్మాణం,ఐటీ, జీఎస్టీ, కోర్టు కేసులు తదితర తీర్మాణాలు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి,కౌన్సిలర్ లు కొట్టె అశోక్, మాడూరి శ్రీనివాస్, మహేషుని సంధ్య, చేపూరి హేమ,బిజిలి అనిత, వడ్లూరి గంగరాజు,కొత్తూరి స్వతంత్ర భారతి,కొత్తూరి మహేష్,పెరుమాళ్ళ మానస, దండే జమున,నలమాచు జ్యోతి,మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ శక్తి సంఘాల ద్వారా ఆర్థిక అభివృద్ధి కి ప్రోత్సాహం

**-జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**సూర్య, జగిత్యాల**

మహిళా శక్తి – మహిళా సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. గురువారం కలెక్ట్రేట్ సమావేశ మందిరంలో మహిళా శక్తి సాధికారతపై జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి సంపత్ రావు, వివిద శాఖల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యం మేర మొక్కలు నాటే కార్యక్రమం పూర్తికావాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాలో వివిధ శాఖల వారిగా నిర్ధేశించిన విధంగా మొక్కలను నాటాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో వివిధ శాఖల అధికారులతో వనమహోత్సవం కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని గ్రామపంచాయితి, మున్సిపాలిటీలలో నిర్దేశించిన లక్ష్యం మేరకు 15శాతం మొక్కలు మాత్రమే హోం ప్లానిటేషన్ కు కేటాయించాలని, 85 శాతం ఇతర ప్లానిటేషన్ జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్లానిటేషన్ పూర్తి చేయడం మాత్రమే కాకుండా జియో ట్యాగింగ్ కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. నర్సరీ మొక్కలు కాకుండా రైతులు కొనుకుని ప్లానిటేషన్ చేయడానికి సిద్ధం అయినట్లయితే, వారికి ప్రభుత్వం నిర్ణయించిన మేరకు మొక్క ఖరీదును కూడా చెల్లించాలని సూచించారు. సకాలంలో ప్లానిటేషన్ పూర్తి చేసి జియో ట్యాగింగ్ కూడా పూర్తయ్యేల చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ హుజురాబాద్ అర్డిఓలు కె. మహేశ్వర్, రమేష్ బాబు, డిఆర్డిఓ శ్రీనివాస్, సిపిఓ కొమరయ్య, సంక్షేమ అధికారి సరస్వతి, ఇండస్ట్రీస్ అధికారి నవీన్, డిపిఓ రవీందర్, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమీషనర్ లు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటడంలో పాల్గొనాలి

**-ఆలయ ఫౌండేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ రమేష్**

**సూర్య, తిమ్మాపూర్**



సమాజ సంక్షేమం కోసం ఆలోచించే ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటడం లో పాల్గొనాలని ఆలయ ఫౌండేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ తీట్ల రమేష్ బాబు పిలుపునిచ్చారు. బసంత్ నగర్ వాస్తవ్యులు, మధ్యప్రదేశ్ లో కమీషనర్ గా విధులు నిర్వహిస్తున్న పరికిపండ్ల నరహరి మార్గదర్శనం లో నడుస్తున్న ఆలయ ఫౌండేషన్ సభ్యులు గురువారం మండలంలోని మహాత్మా నగర్, కొత్తపల్లి లో పర్యటన చేసారు. మహాత్మా నగర్ లోని మానసిక వికలాంగుల పాఠశాల లో విద్యార్థులను కలిసి వారితో మాట్లాడారు. పాఠశాల కు అవసరమయ్యే వాటి విషయంలో తమవంతు గా సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కొత్తపెల్లి లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వాతావరణం కాలుష్యం ను తగ్గించే క్రమంలో గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడటం లో ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఫౌండేషన్ సభ్యులు మిట్టపెల్లి రాజేందర్,సుగుర్తి జగదీశ్వరాచారి,అరవింద్ యాదవ్, గడ్డం అరుణ్, కొలుగూరి వెంకటేష్,మహేష్ పటేల్,సూద్దాల సతీష్,గడ్డం లక్ష్మణ్,శ్రవణ్, అజయ్, రమేష్, అన్వేష్, నిఖిల్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత

**-గందె రాధిక**

**సూర్య, హుజురాబాద్**



వాతావరణ సమతుల్యత కాపాడడం కోసం మొక్కలు నాటాలని, పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అని హుజురాబాద్ పురపాలక చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. గురువారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని పార్కులో వన మహోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వన మహోత్సవంను పురస్కరించుకొని పట్టణ ప్రజలు పాలుపంచుకొని, మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు, ఇంచార్జి మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ జి. సాంబరాజు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ పి. వినయ్, వార్డు అధికారులు, సిబ్బంది, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత వైద్య శిబిరము

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



వాసవి వాగ్దేవి వనితా క్లబ్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో గురువారం మహిళలకు ఉచిత వైద్య శిబిరము నిర్వహించనైనది. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు వాసవియన్ ఆర్ రవి చంద్రన్, చిత్ర దంపతుల వివాహ దినోత్సవ సందర్భంగా ఈ వైద్య శిబిరాన్ని హౌసింగ్ బోర్డ్‌లో గల తాత్విక నర్సింగ్ హోమ్ లో వారి సహకారం తో నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో మహిళా వైద్యురాలు, గైనకాలజిస్ట్ డాక్టర్ తాత్విక ప్రసాద్, డాక్టర్ రవికిరణ్ పాల్గొని మహిళలకు పరీక్షలు చేసి తగిన సలహాలు సూచనలు ఇచ్చినారు.అవసరం ఉన్నవారికి మందులు ఉచితంగా పంపిణీ చేసినారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు మాడిశెట్టి ఉమాదేవి, ఉపాధ్యక్షురాలు లత, తిరుపతమ్మ, రాజమణి, ఇందిర, మంజు నిర్మల, వాగ్దేవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జనాభా పెరుగుదలతోనే పేదరికం

**సూర్య జగిత్యాల**

జనాభా పెరుగుదలే పేదరికానికి ప్రధాన కారణమని, జనాభా నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.డి. సమియోద్దిన్ అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జగిత్యాల ఐఎంఏ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.డి. సమియోద్దిన్ హజరై మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ కోసం ప్రభుత్వం అనేక పద్దలను ప్రవేశపెట్టిందని, వివాహం తర్వాత తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించి, కనీసం రెండు సంవత్సరాల తర్వాత మొదటి బిడ్డ అలాగే రెండవ సంతానం కనీసం మూడు సంవత్సరాల వ్యవధి పాటించాలన్నారు. అందువల్ల భార్యతో పాటు పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లలో మహిళలకు చేసే ట్యూబెక్టమీ ఆపరేషన్ కంటే మగవారికి చేసే వ్యాసెక్టమీ ఆపరేషన్ చాలా సులువైనదని, పురుషులు ఎటువంటి అపోహలకు గురికాకుండా ఎన్ ఎస్ వి ఆపరేషన్ కు



ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ప్రస్తుతం భారతదేశ ప్రత్యుత్పత్తి రేటు 2.1 గా ఉందని, తెలంగాణ ప్రత్యుత్పత్తి రేటు 1.8 గా ఉందని, జగిత్యాల జిల్లా ప్రత్యుత్పత్తి రేటు 1. 7 ఉండగా దాన్ని 1.5 కి తేవడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. దీనికోసం ముఖ్యంగా కుటుంబ నియంత్రణ పద్ధతులతోనే జనాభా నియంత్రించ వచ్చు న్నారు. ఇందులో ముఖ్యంగా తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులైన పిపిఐయుసిడి పద్ధతి వినియోగాన్ని పెంపొందించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది అధికారులు అందిచిన సేవలను అభిన ఒదించారు. అలాగే లక్కీ డ్రా లో విజేతలుగా నిలిచిన ఒక పాపకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకున్న ఆదర్శ దంపతులకు రూపాయలు 1,000 అందజేస్తున్నం, కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులైన అంతర ఇంజక్షన్ వాడుతున్న ఆదర్శ జంట దుంపల రజిత, నగదు ప్రోత్సాహం 1,000 రూపాయలు అందజే స్తున్నమని. తాత్కాలిక పద్ధతైన ఐయూసీడీ వాడుతున్న ఆదర్శ జంట మారంపెల్లి లక్ష్మీ కూడా 1,000 రూపాయల నగదు ప్రోత్సాహం అందజే స్తున్నామని తెలిపారు. అదేమాదిరిగా జిల్లాలో ఉత్తమ కుటుంబ నియంత్రణ సర్జన్ గా ఉతమ సేవలందించిన డా. సృజన, ఉత్తమ సిబ్బంది- నర్సింగ్ ఆఫీసర్ ఐ. రఘువీర్, పర్యవేక్షకురాలు యస్ సులోచన, ఆరోగ్య కార్యకర్త కే. సత్యవతి, ఆశా కార్యకర్త తస్లీమా సుల్తాన లకు ప్రోత్సాహక బహుమతులు అందచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారులు డా. ఎ. శ్రీనివాస్, డాక్టర్ జైపాల్ రెడ్డి, డిప్యుటి యస్. ఓ. తిరుపతి, డెమో తులసి రమణ, హెచ్ ఈ భూమేశ్వర్, ఆరోగ్య విష్టిరణ అధికారి, ఈ.రాం కుమార్,సూపర్వైజర్ లు సత్యనారాయణ, యం.శ్యామ్ సుందర్, బి.మురళి, యం. శ్రీనివాస్, డి.పి.పి.యం. హరీష్, యల్.డి. కంప్యూటర్ శరత్, అజార్, జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**సూర్య, కోరుట్ల టౌన్**



పట్టణంలోని శ్రీ దుర్గా దేవాలయ ంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు బీజేపీ కౌన్సిలర్ పెండెం గణేష్ ఆధ్వర్యంలో గురు వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం కేకు కట్ చేసారు. అనంతరం గణేష్ మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురాగ్యాలతో ఉండాలని, అమ్మవారి ఆశీర్వాదం ఎల్లవేళలో ఉండాలని, శ్రీ దుర్గా అమ్మవారిని కోరుకున్నామని, ఒక సామాన్యకార్యకర్త నుండి ఎంపీగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా ఎదిగిన బండి సంజయ్ కుమార్ అని, అలాగే ప్రజల కష్టాలను తెలుసుకోవడనికి నిరంతరం శ్రమిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలు తెలుసు కుంటూ వారి బాటలో నడుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు కలాల సాయిచందు, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్, మాజీ బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ దమ్మ సంతోష్, నాయకులు గిన్నెల అశోక్, కసుల గంగాధర్, గుండేటి సంజీవ్, గందె నవీన్, మరిపెల్లి నవీన్, గుండేటి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మకు బోనాలు సమర్పించిన గంగ పుత్రులు

**సూర్య -కోరుట్ల**

పట్టణంలోనిగంగపుత్ర సంగం ఆధ్వర్యంలో రాంనగర్ నుండి పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా కోరుట్ల రాంనగర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నుండి బోనాలు తీసుకొని ఊళ్ళో పోచమ్మ, మహాలక్ష్మి ఐజతల పోచమ్మ, అమ్మవార్లకు సమర్పించడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో 22 వార్డు కౌన్సిలర్ మాడవేనీ నరేష్ బిజెపి ఫ్లోర్ లీడర్ గంగపుత్ర సంఘం గౌరవ అధ్యక్షులు,గంగపుత్ర సంఘ అధ్యక్షులు మాడవెనీ సురేష్ ఉపాధ్యక్షులు కార్య దర్శి గడ్డం అశోక్ .ఎల్ల నరసయ్య, ప్రధాన కార్యదర్శి తోకల శ్రీను, సహాయ కార్యదర్శి కొండయ్య ,కోలకాని గొప్పల రాజు , రైటర్ దేశవెని ప్రశాంత్, కమిటీ ఎన్నారై సెల్ బిజెపి తెలంగాణ సభ్యుడు ఆర్మూర్ వినోద్, మహిళలు బిజెపి పట్టణ ఉపాధ్యక్షురాలు స్వప్న, గంగపుత్ర సంఘం మహిళలు, పుష్పలత, నీలరాణి దేశవెని లత, మహిళలు సంఘ సభ్యులు ,యువకులు పాల్గొన్నారు.



## గీతా కార్మికుల హక్కుల సాధనకు కృషి చేస్తా

**- సర్దార్ సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశురాం గౌడ్**

**సూర్య జగిత్యాల**



గీతా కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం కార్మికులతో కలిసి పోరాటం చేస్తామని సర్దార్ సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశురాం గౌడ్ అన్నారు.గురువారం జగిత్యాల పట్టణంలో సంఘ కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా గత పాలకవర్గాన్ని రద్దుచేసి నూతన పాలకవర్గాన్ని నియమించారు. అధ్యక్షులుగా చెట్ల చంద్రశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నాయిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ గా కట్ట నరస గౌడ్ లను నియమించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉంటూ ప్రభుత్వం నుండి రావలసిన సంక్షేమ ఫలాలు అందించడానికి తమ సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్గౌడ్,సంఘ వ్యవస్థాపక సభ్యులు సంపునూరి మల్లేశం గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, సంఘ నాయకులు నేరెళ్ల సుభాష్ గౌడ్, నరేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**- మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల**

ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో అర్హులైన లబ్ధదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ఎన్నికల కోడ్ వల్ల కాస్త ఆలస్యమైందని అన్నారు. ప్రభుత్వం సామాజిక బాధ్యతగా నిరుపేద బిడ్డలకు వివాహం జరిగినప్పుడు ఏలాంటి ఇబ్బంది తలెత్తకుండా కళ్యాణ లక్ష్మి తోడ్పాటునందిస్తాయన్నారు. సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలియజేశారు. మహిళా తల్లులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి ఇంటికి 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఇండ్లు లేని వారికి త్వరలోనే వాటి నిర్మాణానికి బీసీలకు ఐదు లక్షలు ఇతరులకు ఆరు లక్షల ఇవ్వడం జరుగుతుందన్నారు.

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గౌతమ్ రెడ్డి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా జెడ్పి సి.ఈ.ఓ గౌతమ్ రెడ్డి ని నియమిస్తూ గురు వారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ని ఆయన మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు.

## నాటిన మొక్కలను సంరక్షించాలి

**సూర్య కోరుట్ల రూరల్**



కోరుట్ల మండలం ధర్మారం గ్రామం లోని వన మహెూత్సవం భాగంగా ప్రభుత్వ పాఠశాల లో ప్రధానో పాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి గురు వారం మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ రంజిత్ రెడ్డి ఉపాధ్యాయులు చిరంజీవి నవీన్ కమిటీ మెంబర్లు అర్జున్ రాజేష్ మల్లారెడ్డి పాల్గొన్నారు

## కోరుట్ల సెల్ పాయింట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షునిగా శ్రీనివాస్

**సూర్య, కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని సెల్ పాయి ంట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షు నిగా రుద్ర శ్రీనివాస్ ఎన్నికగా, అధ్యక్షునిగా బోగ శ్రీనివాస్, ఉపాధ్య క్షునిగా అఫ్జల్, ప్రధాన కార్యదర్శిగా గాజుల మధు, కోశాధికారిగా అడ్ల గట్ట సురేష్, సహాయ కార్యదర్శిగా అబీరార్ హుస్సేన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## బోనాల పండుగకు రావాలని మున్సిపల్ చైర్పర్సన్ కు ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల మేదిని లలిత కళాక్షేత్రం వారి ఆధ్వర్యంలో జరిగే బోనాల పండుగ నాట్య ప్రదర్శన కార్యక్రమానికి హాజరు కావలసిందిగా గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కు నిర్వాహకులు ఆహ్వాన పత్రికను అందించారు. మున్సిపల్ చైర్ పర్సన్ ప్రదర్శనకు హాజరవుతానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాట్య సామ్రాట్ బొమ్మిడి నరేష్, కౌన్సిలర్ రేణుక మొగిలి, ఫర్హీన్ సుల్తాన, కమల్ తదితర నాయకులు ఉన్నారు

## విలాయతా బాద్ ను సందర్శించిన జిల్లా వైద్య బృందం

**సూర్య మేడిపల్లి**



వర్షాకాలం ప్రారంభం కావడంతో ప్రజలు అంటువ్యాధుల భారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని గురువారం రోజు జిల్లా వైద్య బృందం మండలంలోని విలాయతా బాద్ గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలకు ఆరోగ్య సూచనలు, అంటువ్యాధుల నివారణ చర్యలు గురించి అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు ఉండరాదని, టైర్లు,కూలర్లు,రోళ్ళు పై మూతలు పెట్టుకోవాలని తెలిపారు.గ్రామంలో త్రాగు నీటి ట్యాంక్ ను బ్లీచింగ్ పౌడర్ తో క్లోరినేషన్ చెయ్యాలని గ్రామపంచాయతీ కార్యదర్శి,సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఎండీ సమీయొద్దీన్,హెల్త్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్,మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ చంద్ర,సీ హెస్ ఓ దేవయ్య,పీ హెచ్ ఎన్ భారతి లక్ష్మి,సూపర్వైజర్ పుష్ప,జిల్లా హేస్ ఈ ఓ మురళీ,పంచాయతీ కార్యదర్శి ఏస్ డీ ఇసాక్,అంగన్వాడి వనజ,ఆశ వర్కర్ లు భాగ్య పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**సూర్య కోరుట్ల టౌన్**



హైదరాబాద్ ఉస్మానియా యూని వర్సిటీలో విద్యార్థులు నిరసన తెలు పగా ఆ కార్యక్రమాన్ని కవర్ చేయ డానికి వెళ్లిన ఓ ఛానల్ జర్నలిస్టుపై పోలీసులు దాడి చేశారని, దాడికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ దాడిని నిరసిస్తూ కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి పత్రం గురువారం ఇచ్చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించిన అధికారులను సస్పెండ్ చేయాలని జర్నలిస్టుకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గోడుసేక రాజు , ఆకుల మల్లికార్జున్ భోగ నవీన్, గుండేటి రాజు,అల్లె సతీష్, సాజిద్, బలిజ సంతోష్,రాచర్ల సుమన్, సంతోష్, శ్రీకాంత్, శ్రీనివాస్, అలీ, పాటిల్ విజయ్, శ్రీకాంత్,బాణాల శ్రీధర్, నామాల రాకేష్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య,రాయికల్**

డీఎస్సీ అభ్యర్థులపై దాడిని నిరసిస్తూ బీఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం నకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయికల్ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద కాంగ్రెస్ ప్రభుత్వమునకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మ్యాకల కాంతారావు, తురగ శ్రీధర్ రెడ్డి,మహేష్ గౌడ్,కన్నాక మహేందర్,కో ఆప్షన్ సభ్యులు సోహెయిల్, నాయకులు ఎలిగేటి అనిల్ కుమార్,శ్రీరాముల సత్యనారా యణ,ఎండెల గణేష్,ఏనుగందుల లింగం గౌడ్,వినోద్, బాబా ,లక్ష్మణ్, మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


# సూర్య
www.suryaa.com
## పెద్దపల్లి
శుక్రవారం 12 జూలై 2024 5

# ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాల విద్యపై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లతో సమీక్షించారు. ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం అమలు, కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలల మానిటరింగ్, విద్యా బోధన విధానాలు, ప్రస్తుత విద్యా సంవత్సరం రూపొందించుకున్న లక్ష్యాలు మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలలో చదివే విద్యార్థుల పట్ల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రతి వారం కాంప్లెక్స్ పరిధిలో కనీసం 3 పాఠశాలలను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు పాఠశాలలో కనీసం హాఫ్ డే ఉండాలని, పాఠ్యాం శాల బోధన వినాలని, పాఠ శాలకు మంచి ఉపయో౼కరమైన ఫీడ్ బ్యాక్ అందిం చాలని అన్నారు.



ప్రభుత్వ పాఠశ౼లలకు విద్యార్థులు రెగ్యులర్ గా హాజరు కావాలని, హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై శ్రద్ద వహించి వారి ఇంటికి వెళ్ళి ఫాలో అప్ చేసే విధంగా చూడాలని అన్నారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాల ంలో చేరుకునేలా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. పాఠ్యాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలని, దీనికి అనుసరించాల్సిన విధానం గురించి ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు, సూచనలను ఎప్పటికప్పుడు అందించాల ని అన్నారు. పిల్లలకు మంచి అలవాట్లు, వ్యక్తిత్వం పెంపొందించే విధంగా నీతి కథలు, మోరల్ స్టడీస్ బోధించాలని, విద్యార్థుల ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. విద్యా సంవత్సరం ముగిసే నాటికి మన పాఠశాలలో ఉన్న విద్యార్థుల్లో కనీసం 90 శాతం మంది విద్యార్థులు విద్యా ప్రమాణాలను సాధించడమే లక్ష్యంగా మనమంతా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి నెల 3వ తారీఖు కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి విద్యా ప్రమాణాల పురోగతిపై చర్చించాలని, ఈ సమావేశాల మినిట్స్ కాపీలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలి..

### - శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

**సూర్య-పెద్దపల్లి టౌన్**

పెద్దపల్లి పట్టణాన్ని సుందరమైన పరిశుభ్రంగా తీర్చిదిద్దడానికి ప్రజలు సహకరించాలని అలాగే అధికారులు పకడ్బందీగా పని చేయాలని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని 08 మరియు 09 వ వార్డుల్లో శుక్రవారం కౌన్సిలర్లు బొంకూరి బాగ్యలక్ష్మి సురేందర్ సన్నీ, ఎరుకల కల్పన రమేష్ లతో , కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా వార్డులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోడ్లు మరియు కాలువలు, డ్రైనేజీలలో చెత్తను పడవేయకుండ ఉండాలని వార్డు ప్రజలను ఎమ్మెల్యే కోరారు. డ్రైనేజీ మరియు ఓపెన్ లాండ్ లోని చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బంది వారికి అదేశించారు. ఎనిమిది, తొమ్మిదవ వార్డులలో రోడ్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు అతి త్వరలో నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా 30 కోట్ల రూపాయలను మంజూరు చేశామని అనంతరం వార్డులలో వన మహోత్సవం సందర్భంగా మొక్కలను నాటారు. అలాగే వార్డుల ప్రజలకు ఇంటింటా తిరిగి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని 8 %ు% 9వ వార్డులలో ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి పర్యటించడం జరిగిందని అలాగే వార్డుల ప్రజలు తమ సమస్యలను మా దృష్టికి తీసుకురావడం జరిగిందని అతి త్వరలో తమ తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు అడిగిన విధంగా పలు ప్రాంతాల్లో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మాణం చేపడతామని తెలియజేశారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను పునరావృతం కాకుండా చూసుకుంటామని అన్నారు. వార్డులో ఉన్న ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి కౌన్సిలర్లు దృష్టికి తీసుకురావాలని వాటిని మేము వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎ. ఈ సతీష్, మున్సిపల్ మేనేజర్ శివ ప్రసాద్, పట్టణ కౌన్సిలర్లు, ప్రభుత్వ అధికారులు, ఎ.ఎన్.ఎం లు, ఆశా వర్కర్లు, విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డుల ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రపంచ జనాభా దినోత్సవం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా జనాభా పెరుగుదలతో మానవాళికి కలిగే నష్టాలు గూర్చి ప్రజలకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భావన, వైద్య ఆరోగ్య విస్తరణాధికారి ఆరెల్లి లక్ష్మణ్, ఆరోగ్య సహాయకురాలు బి కవిత, ఆశాలు దొడ్ల పద్మ ,దొడ్ల సంధ్యా రాణి, జి శారద, ఆరోగ్య కేంద్రం సిబ్బంది జోష్ణ, సృజన, ఎర్ర ముత్యాల రమే ష్, శ్రీనివాస్. ఉపాధ్యాయుడు మల్లికార్జున్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి న్యాయం చేయాలి

### - జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేసిన

### - బీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ నాయకురాలు దాసరి ఉష

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి ప్రభుత్వ దావకానలో ప్రమాదానికి గురై సెప్టిక్ ట్యాంక్ సంపులో పడి మృతి చెందిన జాన్ వెస్లీ కుటుంబానికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను దాసరి ఉష కోరారు . పెద్దపల్లి దావఖానాలో మౌలిక వసతులు కల్పించడంతోపాటు పారిశుద్ధ నిర్వహణ కరెంటు లాంటి తక్షణ కర్తవ్యాలుగా స్వీకరించి పనులు చేయించాలని తెలిపారు. డాక్టర్లు అధికారుల నిర్లక్ష్యం కారణంగానే జాన్ వెస్లీ మృతి చెందాడని మృతుని కుటుంబానికి నష్టపరిహారంగా పది లక్షల రూపాయలు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని దాసరి ఉష కలెక్టర్ ను కోరారు. ప్రమాదంపై పూర్తి దర్యాప్తు చేయించాలని నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ లో పెద్దపల్లి కౌన్సిలర్లు వీరబోయిన శ్రీనివాస్ రెల్లి స్వామి చిన్నల్వల ఎంపీటీసీ గుర్రం సంపత్ ఎండి ఖదీర్ మాదిగ శక్తి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి నాయకులు తాళ్లపల్లి అంజయ్య సాయి వంశీ పల్లె రాకేష్ ,పందిళ్ళ యూత్ అధ్యక్షుడు దరుముల రవి,కొత్తూరు రాజు, ఇల్లందుల ప్రశాంత్, ఇల్లందుల రాజకుమార్,తదితరులు ఉన్నారు.

## బీఎంఎస్ మహాసభలకు రూ.5 వేల విరాళం అందించిన స్వామి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) యూనియన్ గేట్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా యూనియన్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య హాజరై మాట్లాడారు. ఈ నెల 14వ తేదీన శ్రీరాంపూర్ లో నిర్వహించే ద్వైవార్షిక మహాసభలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ మహాసభలకు ఆఫీస్ సెక్రటరీ మామిడి స్వామి నేను సైతం ఆర్థిక విరాళం ఇస్తానని కార్మికుల సమక్షంలో రూ.5000/- చెక్కును కార్మికుల సమక్షంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 ఏరియా ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్, కార్యదర్శి రౌతు రమేష్, తదితరులు పాల్గోన్నారు.

# సమ్మయ్య మృతదేహానికి నివాళ్లు

**సూర్య-పెద్దపల్లి టౌన్**



బి ఆర్ ఎస్ పార్టీ 32వ వార్డు అధ్యక్షులు మరియు పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ అనారోగ్య కారణాల వలన మరణించిన సందర్భంగా వారి పార్థివ దేహానికి పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి దాసరి మనోహర్ రెడ్డి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, సానుభూతి తెలియ జేశారు. ఇట్టి పరామర్శ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ కౌన్సిలర్లు పస్తం హనుమంతు, పెంచాల శ్రీధర్, పెద్ది వెంకటేష్, పూదరి చంద్రశేఖర్, నాంసాని సరేష్ బాబు 33 వార్డు అధ్యక్షులు చొప్పరి అన్వేష్ , నాయకులు కాశిపాక వాసు, బొడ్డుపల్లి రమేష్ పల్లె మధు, కమటం శ్రీధర్, గొట్టే ముక్కుల శ్రీనివాస్, ఖాదర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి.

### - జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పిఎం షేక్.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని పెద్దపల్లి జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పిఎం షేక్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను కోరారు. గురువారం ఆయన కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో జరిగిన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిఎం షేక్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి, సమన్వయంతో పని చేస్తూ ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి కార్యక్రమాలను పగడ్బందీగా అమలు చేయాలన్నారు. చదువులో వెనకబడిన పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అవసరమైతే వారికి ప్రత్యేక తరగతులను నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారని, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ జిల్లాను అగ్రభాగాన నిలపాలని ఆయన కోరారు. అనంతరం ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి సిరిమల్ల మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎన్ సునీత, సత్య లక్ష్మి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు, ఎమ్మార్సీ సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం

### -జిఎం నరేంద్ర సుధాకరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరమని ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. ఆర్జీ-3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 14 మందికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను గురువారం జిఎం. కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో ఆర్జీ-3 జీ.ఎం నరేంద్ర సుధాకర రావు అందజేశారు. ఈ సందర్భంగా జిఎం నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ, ప్రభుత్వ ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. చెడు అలవాట్లకు బానిసై విధులకు గైర్హాజరు కావద్దని, సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి మున్ముందు మంచి పదోన్నతులు సాధించి కుటుంబం తో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ప్రతినిధులు జూపాక రాంచందర్, సాయి కృష్ణ, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డివైపిఎం గుర్రం శ్రీహరి, జూనియర్ అసిస్టెంట్ క్రాంతి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీపీసీ లేబర్ గేట్ ఎదుట కార్మికుల ధర్నా

## -స్థానికులకేనా నిబంధనలు, ఇతర రాష్ట్రాల వారికి అవి వర్తించవా..?

## -బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి

**సూర్య-గోదావరిఖని**

రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయబద్ధంగా సంక్రమించే హక్కుల విషయంలో యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరును గర్హిస్తూ గురువారం ఆ కార్మికులు ప్రాజెక్ట్ లేబర్ గేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సీనియర్ నేత బాబా సలీం పాషా తో కలిసి బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ 2018, 2022 లో ఎన్టీపీసీ యాజమాన్యం కార్మిక సంఘాల జేఏసీతో చేసుకున్న ఒప్పందంలోని అంశాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్ పాలసీ, ఐటిఐ ప్రమోషన్ పాలసీ, డిపెండెంట్ లకు ఉద్యోగ అవకాశాలు ఉద్యోగ అవకాశాలు, అలవెన్స్ ల చెల్లింపు, 60 సంవత్సరాలు పైబడిన కార్మికుల తొలగింపు, మెడికల్ చెకప్ పేరుతో పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ తీసుకురావాలని అనేక రకాలుగా కార్మికులను ఇబ్బందులకు, వేధింపులకు గురి చేయడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం



చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి త్వరలో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి అందులో సుదీర్ఘంగా సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి కార్యచరణతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వారికి ఎటువంటి నిబంధన లేకుండానే కాంట్రాక్ట్ కార్మికులుగా తీసుకోవడం జరుగుతుందని స్థానికులకు మాత్రమే ఏక్కడ లేని విధంగా నిబంధనలు పెట్టి ఏదో ఒక రకంగా ఉద్యోగం నుంచి తొలగించాలనే దుష్ట ఆలోచనలో యాజమాన్యం ఉందని హరి ఆరోపించారు. ఉన్న కార్మికులను ఏదో ఒక సాకుతో తొలగించి కొత్తగా వారిని ఉద్యోగంలోకి తీసుకోవడం ద్వారా ఒక్కొక్కరి నుంచి రూ.4 లక్షల రూపాయలు వసూలు చేయవచ్చనే ఆలోచనలో కొంతమంది ఉన్నారని, కొత్తగా వచ్చిన కార్మికులకు అలవెన్స్ లు అందుతుండగా పాతవారికి ఎందుకు అలవెన్స్ లు అందడం లేదని ప్రశ్నించారు. యాజమాన్య విధానాలను నిరసిస్తూ మొదటి షిఫ్ట్ 6 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు పెద్ద ఎత్తున కార్మికులు ధర్నా చేపట్టారు. ఇంకా ఈ ధర్నా కార్యక్రమంలో గోదావరి ఏరియా ఎన్టీపీసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చిలుక శంకర్, బి బుచ్చయ్య , సిఐటియు నాయకులు నాంసాని శంకర్, జి.లక్ష్మారెడ్డి, టిఎన్టీయుసి మెయింటనెన్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏ.శ్రీనివాస్, ఎం.కొమురయ్య గారు, ఇతర కార్మిక సంఘాల నాయకులు ఎం.శంకర్, లక్ష్మన్ నాగభూషణం, ఇజ్జిగిరి భూమయ్య, ఆర్.రాయమల్లు, బూమల్ల చందర్, హైమద్ పాషా, ఆర్.రాయమల్లయ్య, కె.మహెందర్ తో పాటు 2 వేల మంది కార్మికులు పాల్గొన్నారు.

## రక్త సంబంధీకుల నుండి చట్టపరమైన దత్తత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పిల్లలు లేని దంపతులకు రక్త సంబంధీకుల నుండి చట్టపరమైన దత్తతను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా ఇచ్చారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఈ దత్తత కార్యక్రమం జరిగింది. కరీంనగర్ సీతారాంపూర్‌కు చెందిన పిల్లలు లేని దంపతులు మెహర్‌నగర్ చెందిన వారి రక్త సంబంధీకుల నుండి 11 నెలల శిశువును దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ రక్త సంబంధీకుల నుండి పిల్లలను దత్తత తీసుకోవాలనుకుంటే జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంద్రించాలని అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా రక్త సంబంధీకులను దత్తత తీసుకోవడం వల్ల ఆ దత్తతకు చట్టబద్ధత ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, డిసిపిఓ శాంత, పి.ఓ తిరుపతి, చైల్డ్ హెల్ప్‌లైన్ కో-ఆర్డినేటర్ సంపత్, శిశుగృహ మేనేజర్ తేజస్వి పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తిచేయాలి

**-కలెక్టర్ సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల**



అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు.గురు వారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల ప్రగతిపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని అధికారులను ఆదేశించారు. ప్రతి వారం పనులపై సమీక్ష జరుగునని సంబంధించిన ఇంజనీర్లు జియో టాగింగ్ ఫొటోల తో హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఇన్చార్జి అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, జిల్లా విద్యాధికారి బి జగన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్ మృతికి సంతాపం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లోని బేస్ వర్క్ షాప్ లో జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తున్న ఎండి. హుస్సేన్ అనారోగ్యం తో మృతి చెందడం పట్ల ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో హెచ్ఓడి జివి సత్యనారాయణ,జక్కుల దామోదర్ రావు, నక్క రమేష్, ఏంఏ.అజిజ్, ఎస్ఈ ఐ.శ్రీనివాస్, డివైఎస్ఈ రఘు కుమార్, జెఈ రవీందర్, తో పాటు సూపెర్వైజర్లు.కార్మికులు.కార్మిక నాయకులు.

## మహిళల సాధికారతనే ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ వంశీ**

**- 2కోట్ల 60లక్షల 22 వేల చెక్కులను మహిళా సంఘాల సంఘాల ఖాతాలో జమ**

**సూర్య ధర్మపురి**



మహిళల సాధికారతనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మహిళల పొదుపు సంఘాల సమావేశమునకు ఎంపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ధర్మపురి పా ఎన్టీయుసి మెయింటనెన్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏ.శ్రీనివాస్, ఎం.కొమురయ్య గారు, ఇతర కార్మిక సంఘాల నాయకులు ఎం.శంకర్, లక్ష్మన్ నాగభూషణం, ఇజ్జిగిరి భూమయ్య, ఆర్.రాయమల్లు, బూమల్ల చందర్, హైమద్ పాషా, ఆర్.రాయమల్లయ్య, కె.మహెందర్ తో పాటు 2 వేల మంది కార్మికులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు , కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా గురువారం రోజున కరీంనగర్ టవర్ సర్కిల్ వద్ద బిజెపి నాయకులు,కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ సామాన్య కార్యకర్త నుండి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారని , కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం జరుగుతున్న జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు భాస సత్యనారాయణ రావు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, వాణిజ్య సెల్ అధ్యక్షులు పసుపులేటి శివానందం, కార్పొరేటర్లు పెద్దపల్లి జితేందర్, దురిశెట్టి అనుప్, తాళ్లపల్లి హరికుమార్ గౌడ్, కైలాస నవీన్, సురేష్ , అల్లంకి సంతోష్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు ప్రోత్సాహించాలి

**-కలెక్టర్ సత్య ప్రసాద్** **సూర్య జగిత్యాల**

మహిళా శక్తి - మహిళా సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు ప్రోత్సహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శక్తి సాధికారతపై జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్ రావు, వివిద శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీవి చిన్న తప్పుల లేక పెద్ద తప్పుల..

**-ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ అధ్యక్షులు కొరివి వేణుగోపాల్**

**సూర్య కరీంనగర్ టౌన్**



బిఆర్ఎస్ పార్టీ చిన్న తప్పుల్లు మాత్రమే చేసిందని కేటీఆర్ అంటుంటే, బిఆర్ఎస్ ను అధికారానికి దూరంగా ఉంచడం ప్రజలు తప్పు చేశారని కేసిఆర్ అంటున్నాడు. బిఆర్ఎస్ పార్టీ చేసినవి చిన్న తప్పులు ఏ మాత్రం కావు , చాలా పెద్ద తప్పులే చేసింది అని ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ అధ్యక్షులు కొరివి వేణుగోపాల్అన్నారు.ధరణి ఒక పాపాల పుట్ట , ధరణి వలన 22 లక్షల ఎకరాల భూమిని సమస్య త్మంగా తయారు చేసి ఎందరో రైతుల చవులకు కారణమయింది , దాదాపు 50,000 వేల కోట్ల రూపాయల విలువ భూములను 6 లక్షల కోట్ల అప్పు రాష్ట్ర ప్రభుత్వ నెత్తిన మోపినారు , దాని వలన కొత్త ప్రభుత్వం పై అధిక ఆర్థిక భారం, పొగా 1 లక్ష కోట్ల పెండింగ్ బిల్స్ మిగిలి ఉన్నాయి. పార్టీ పిరాయింపులనును ప్రోత్సహించింది మీరు కాదా , 2014 లో టిడిపి ఎంఎల్ఏ లను, 2019 లో కాంగ్రెస్ ఎంఎల్ఏ లను మీ పార్టీ లో కలుపుకొని ఎక్కడ అధికారం ఉంటే అక్కడికి చేరుకోవాలనే సంప్రదాయాన్ని మొదలు పెట్టి ఇప్పుడు గగ్గోలు పెడితే ఏమి లాభం అని అన్నారు. గజ్జెల ఆనంద రావు, బోయినిపల్లి చంద్రయ్య ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు.

## బండి సంజయ్ పుట్టిన రోజు సందర్బంగా నోట్ బుక్స్ పెన్నుల పంపిణీ

**సూర్య, ఇల్లందకుంట**



కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ 53వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో భారతీయ జనతా యువమోర్చా సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పిల్లలకు నోటు బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా నాయకులు మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని, అమ్మవారి ఆశీస్సులతో రానున్న కాలంలో కరీంనగర్ ప్రజలకు రాష్ట్ర ప్రజలందరికీ మరిన్ని సేవలు అందించాలని కోరుకుంటూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైయం సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి, గ్రామ బూత్ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాసరెడ్డి,ఈరబోయిన సతీష్, బండి రాజు, పోలు సంపత్ పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు స్వాగత కార్యక్రమం

**సూర్య, వీణవంక**



తెలంగాణ మోడల్ స్కూల్ ఘన్ముకులలో 6 వ తరగతి విద్యార్థులకు స్వాగతం చెబుతూ ఏర్పాటు చేసిన కార్యక్రమం “ఆరంబ్” గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 7, 6 వ తరగతి విద్యార్థులు నృత్యాలు, నాటికలు, ఇతర సాంస్కృతిక అంశాలు ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ వేణు గోపాల రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు వివిధ అంశాలలో ప్రతిభ వ్యక్తీకరించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని, మోడల్ స్కూల్ లో 6 వ తరగతిలో చేరిన విద్యార్థి ఇంటర్మీడియట్ వరకు 7 సంవత్సరాలు చదువుకునే అద్భుత అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల ఉపన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, శ్రీకాంత్, సతీష్ పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న పెద్దపల్లి ఎంపీ

**సూర్య ధర్మపురి**



పెద్దపల్లి ఎంపీగా విజయం సాధించిన అనంతరం మొట్టమొదటిసారిగా ధర్మపురి విచ్చేసిన వంశీ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి గురువారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. దేవస్థానం సాంప్రదాయం ప్రకారం వీరికి మేళతాళాలతో స్వాగతం పలికారు. ముందుగా శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అనుబంధ దేవాలయములైన శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ ఉగ్ర నరసింహ స్వామి, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలను ఆయన దర్శించుకున్నారు. ఆలయ సూపరిడెంట్ ద్యావళ్ల కిరణ్ స్వామి వారి చిత్రపటం, ప్రసాదాన్ని అందజేసి వారిని శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, పాలెపు ప్రవీణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంభి శ్రీనివాసాచార్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలో గురువారం రోజున కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని అతి పురాతన దేవాలయం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం(రామాలయం)లో బండి సంజయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ స్తూపం వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గంట అశోక్, మాజీ సెస్ డైరెక్టర్ కొక్కు దేవేందర్ యాదవ్ లు మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ ఆయురారోగ్యాలతో జీవించాలని ఇంకా మంచి పదవులలో ఉంటూ ప్రజలకు ఎల్లవేళలా సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ గడ్డ మీది ప్రసాద్ రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కోడె రమేష్ నాయకులు పత్తి స్వామి రాజ్ మాజీ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి లక్ష్మం పతి లక్ష్మంపురం రాజు బోదాసు స్వామి సత్యనారాయణ లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల బిజెపి



అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో కరీంనగర్ ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కాశీ చరణ్,మంచికట్ల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు ఇటికల రాజు, ఇటికల మహేందర్, మేకల సురేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు సిలివేరి ప్రశాంత్, బీజేవైఎం మండల అధ్యక్షులు కోసి వినయ్,సోషల్ మీడియా కన్వీనర్ కన్నె అరుణ్, నాగుల శ్రీనివాస్,మోర శ్రీనివాస్, విశ్వనాధుల బ్రహ్మాచారి, ఆశీర్వాదం లక్ష్మారెడ్డి, భాస్కర్ గౌడ్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కాసుగంటి రాజు,బీజేవైఎం జిల్లా సెక్రటరీ చిందం నరేష్ ,సీనియర్ నాయకులు ఆసాని రామలింగారెడ్డి, ఎస్సి మోర్చ నాయకులు సిరిసిల్ల వంశీ,జిందం సంతోష్ ,తిరుపతి రెడ్డి,కందుకూరి మహేష్, మధు,వంగా రాజు, శ్రీనివాస్, రాజు ప్రభాకర్,సందీప్,గుగ్గిల అనిల్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**సూర్య సిరిసిల్ల టౌన్**

కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయం మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను సిరిసిల్ల పట్టణంలో బిజెపి నాయకులు,అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కటింగ్ చేసి బండి సంజయ్ కుమార్ కు



జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బిజెపి నాయకులు,కార్యకర్తలు రక్తదానం చేశారు. సిరిసిల్ల పట్టణంలోని విశ్వనాథ ఆలయంలో బండి సంజయ్ కుమార్ పుట్టినరోజును పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగుల శ్రీనివాస్,పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఆడెపు రవీందర్,శీలం రాజు,బల్కం నవీన్ యాదవ్,దాసరి శ్రీనివాస్,మొర శ్రీహరి,గుడ్ల విష్ణు, దుమాల శ్రీకాంత్,గాజుల వేణు,కోడం ఆనంద్ బాబు,గుండెల్లి వేణు,గుడ్ల సురేష్,అంకారపు రాజు, సుంకరి బాలకిషన్,పోతు శ్రీనివాస్,కోడం శ్రీనివాస్, సిరిసిల్ల పట్టణ బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**సూర్య ముస్తాబాద్**

:కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా బందనకల్ గ్రామ ఉప సర్పంచ్ కస్తూరి కార్తిక్ రెడ్డి అధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో బుక్స్ పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో బూత్ అధ్యక్షులు తుపాకుల యాదగిరి గౌడ్,జెల్ల శ్రీకాంత్, ఓ బి సి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయము రాజు,సీనియర్ నాయకులు గల్ రెడ్డి, బాల్ రెడ్డి,మధు,ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కొండూరి జన్మదిన వేడుకలు

**సూర్య తంగళ్లపల్లి**



మండేపల్లిలోని వయోవృద్ధుల ఆశ్రమంలో మాజీ టెస్కాబ్ చైర్మన్ కేడీసీసీ బ్యాంక్ అధ్యక్షులు కొండూరి రవీందర్ రావు జన్మదిన సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేసిన అనంతరం, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గజభీంకర్ రాజన్న,మాజీ ఎంపీపీ పడిగల మానస రాజు,మాజీ ఏఎంసీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్లు బండి దేవదాస్ గౌడ్,భాస్కర్ గౌడ్,సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి,మాజీ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు,మాజీ సర్పంచులు ఘనప శివ జ్యోతి,వలకొండ వేణుగోపాలరావు, కోడం సంధ్యారాణి,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ భోజనశాలను పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్

**సూర్య సిరిసిల్ల టౌన్**



పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నపూర్ణ భోజనశాలను మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహారం లేనిదే ఏ ప్రాణి జీవించలేదని అందుకే మన పెద్దలు అన్నం పరబ్రహ్మ స్వరూపమని, ఆహారం కోసం పేద ప్రజలు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో అక్షయపాత్ర ఫౌండేషన్ వారి సౌజన్యంతో, మాజీమంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ సహకారంతో అన్నపూర్ణ భోజనశాలను ఐదు రూపాయలకే ప్రారంభించు కొని దాదాపు ఐదున్నర సంవత్సరాలుగా సిరిసిల్ల కేంద్రంలో పేద ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని అన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగులకు ఈ పథకం ద్వారా సిరిసిల్ల జిల్లా గ్రంథాలయంలో భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి.లావణ్య,కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు సబ్బని హరీష్,గ్రంథాలయం అధికారులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్క్రాప్ దుకాణాల యజమానులు దొంగ సొత్తు కొనవద్దు

**-స్క్రాప్ వ్యాపారం మాటున అక్రమ దందా కొనసాగిస్తే చర్యలు తప్పవు**

**-జిల్లాలో 27 మంది బైండోవర్**

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో ఉన్న స్క్రాప్ వ్యాపారస్తులు దొంగ సొత్తు కొనవద్దని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కోరారు. నిబంధనలకు అనుగుణంగా స్క్రాప్ వ్యాపారం నిర్వహించుకోవాలే తప్ప, వ్యాపారం మాటున అక్రమ దందా కొనసాగిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. జిల్లాలో రెండు రోజుల వ్యవధిలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న 160 మంది స్క్రాప్ వ్యాపారులు, ఊరూరా తిరిగి కొనే వర్తకులతో కౌన్సెలింగ్ నిర్వహించి,27 మందిని బైండోవర్ చేసినట్టు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా పరిధిలో పాత ఇనుప సామాన్లు కొనే షాప్ యజమానులు, ఊరూరా తిరిగి కొనే వర్తకులకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. వాహనాలు దొంగతనం చేసిన దొంగలు వాటిని విడి భాగాలుగా చేసి స్క్రాప్ యజమానులకు అమ్మడం జరుగుతుందన్న ఎస్పీ, అలాంటి సమాచారం ఉంటే పోలీస్ వారికి తెలపాలని సూచించారు. స్క్రాప్ షాపులో కొనుగోలు ,అమ్మకాలు జరిగిగే ప్రతి వస్తువుకు రిజిస్టర్ మైంటైన్ చేయడంతో పాటు తుక్కుకు సంబంధించి రసీదులు కూడా ఉండాలని అన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం మాటున అక్రమ దందా కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు .

## ప్రజాపాలన సేవా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య ముస్తాబాద్**



మండల కేంద్రములో గురువారము కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజా పాలన సేవా కేంద్రాన్ని పరిశీలించారు .ప్రభుత్వము ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల దరఖాస్తులు ఎలా అప్లోడ్ చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమములో ఎంపిడిఓ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలి

**-డాక్టర్ సుమన్ మోహన్ రావు**

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రపంచ జనాభా దినోత్సవ పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుమన్ మోహన్ రావు ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని యూపీహెచ్ సి అంబేడ్కర్ నగర్ లో అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం వారు మాటాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో అందుతున్న సేవలలో భాగంగా కుటుంబ నియంత్రణ పద్ధతులను,మగవారు నిరోద్ వాడకం ద్వారా గర్భానికి గర్భానికీ మధ్య దూరం సడలించ వచ్చని,ఆడవారికి ఓరల్ పిల్స్,కాపర్ టీ, అంతర ఇంజక్షన్ల వల్ల గర్భానికి దూరం పాటించవచ్చని, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు మగవారికి వాసేక్టమి,ఆడవారికి ట్యూబెక్టమి చేస్తారని దీని వల్ల అధిక జనాభాను నియంత్రించవచ్చని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖలో జనాభా నియంత్రణకు ప్రతిభ కనబరచిన వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డీఎంహెచ్ఓ లు డా.శ్రీరాములు,డా. రజిత,ఆర్ బిఎస్ కే ప్రోగ్రాం ఆఫీసర్ డా.నయీమా, కు.ని. జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రవీందర్, డిప్యూటీ స్టాటిస్టికల్ అధికారి ఎ.పద్మయ్య,రాజ కుమార్,బాలయ్య,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్న డీఈవో

**సూర్య బోయినపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి రమేష్ బోయినపల్లి ఎంఆర్సి లో జరిగిన మండల ప్రధాన ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్నారు. పాఠశాలలో కూడా విద్యార్థులు నమోదును పెంచాలని నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రతి పాఠశాలలో మొక్కలను నాటి వాటిని పెంచే బాధ్యత ఉపాధ్యాయులు విద్యార్థులు తీసుకోవాలని సూచించారు. బోయినపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యాధికారి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్ నోడల్ అధికారి శ్రవణ్ కుమార్ ,స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉషారాణి మిగతా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేలా ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగటానికి ఇందిరా మహిళా శక్తి ఉపయోగపడుతుందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.గురువారం కలెక్టరేట్ ఆడిటోరియం లో ఇందిరా మహిళా శక్తి పై డి ఆర్ డి ఏ, మెప్మా, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ, ఇండస్ట్రీ అధికారులతో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, మహిళలను అద్భుత పారిశ్రామిక వేత్తలుగా తీర్చిద్దాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి రూపకల్పన చేసిందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు వ్యాపారాన్ని ప్రారంభించే ముందు. మీ ద్వారా ఉత్పత్తి అయ్యే వస్తువుకు సంబంధించిన మార్కెటింగ్ మరియు వ్యాపారం గురించిన సంపూర్ణ అవగాహనను పెంపొందించుకొవాలని అన్నారు. కరీంనగర్ జిల్లాలో మొట్ట మొదటగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కొరకు మెప్మా , డిఆర్డిఓ, మహిళల సంఘాలు స్టిచ్చింగ్ చేసి అందించడంతో కార్యక్రమం విజయవంతం అయిందని పేర్కొన్నారు. అదే విధంగా అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా సివిల్ పనులను మహిళా సంఘాల ద్వారా చేపట్టగా 85శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 15శాతం పనులు త్వరగా పూర్తిచేసి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రతి మహిళా ఎదోఒక మైక్రో ఎంటర్ ప్రైజెస్ ను సద్వినియోగం చేసుకుంటున్నారని, 7800 మైక్రో ఎంటర్ ప్రైజెస్ యూనిట్ ల ద్వారా సహాకారం అందిస్తూ. పియంఈజివైయం ద్వారా సబ్సిడి కూడా ఇప్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళా సంఘాలన్ని ఒకే చోట ఒకే విధమైన వ్యాపారాలను నిర్వహించడం వంటివి కాకుండా అక్కడి మార్కెట్ పరీస్థితులకు అనుగునంగా వ్యాపారాలను ప్రారంభించుకోవాలని అన్నారు. వ్యాపారాన్ని సమిష్టిగా నిర్వహించడం మాత్రమే కాదు, వ్యాపార వృద్ధి కూడా సంపూర్ణ సహాయ సహకారాలతో ఎలాంటి అపోహాలకు తావు లేకుండా జరగాలని అప్పుడే అద్భుతమైన విజయాలను చవిచూడగలమన్నారు. కొన్ని చోట్ల స్వయం సహాయ సంఘాల ద్వారా జరిగే వ్యాపారాలు అనుకున్న విజయాలను సాధించినప్పటికి కొంత కాలం నడిపించామా, ఆ తరువాత వ్యాపారం పూర్తిగా మూసివేశామ అన్న చందంగా ఉండకుండదని, పటిష్టమైన క్యాలిటిని డిమాండుకు తగ్గ సప్లైని అందిస్తూ వినియోగదారుల ప్రాధాన్యతను చూరగొని వ్యాపారాలను వృద్ధి చేసుకొవాలని తెలిపారు. అదే విధంగా వ్యాపారం కొరకు తీసుకునే ఋణాలను కూడా సకాలంలో చెల్లించాలని అన్నారు. మహిళా సంఘాలకు ఏమేమి పథకాలు ఉన్నాయో వివరించారు. మహిళా సంఘాలు వ్యక్తిగతంగా కాకుండా సమిష్టిగా ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. డిమాండ్ ప్రాతిపదికన యూనిట్లు ఏర్పాటు చేస్తే అవి ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. అదనపు కలెక్టర్ %శ్రీ%ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, కోటి మంది మహిళలను కొటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ముందుగా వ్యాపారాన్ని ఎక్కడ ప్రారంబించాలనుకున్న, దానికన్న ముందే మన సామర్థ్యం, వీక్ నెస్, సహాకారం, నిజాయితి ఈ విషయాలను గురించి సంపూర్ణ, స్పష్టమైన అవగాహనను కలిగి ఉన్నట్లయితే వ్యాపారాన్ని సునాయాసంగా లాభసాటిగా మార్చుకొగలమని తెలిపారు. అదే విధంగా వ్యాపారాన్ని విజయవంతంగా కొనసాగించే వారిని ఆదర్శంగా తీసుకొని మహిళా సంఘాలన్ని సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఓ శ్రీనివాస్, ఎల్డియం ఆంజనేయులు, జియం ఇండస్ట్రీస్ నవీన్ కుమార్, పశు సంవర్దక శాఖ అధికారి తదితరులు పాల్గోన్నారు.

# భూ సేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సింగరేణి, ఎన్టిపిసి క్రింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సింగరేణి ఆర్జి1, ఆర్జి 2, ఆర్జి 3, ఎన్టిపిసి పరిధిలో పెండింగ్ భూ సేకరణపై అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్టిపిసి ఎస్.టి.పి.పి. స్టేజ్ 2 యాష్ డైక్ నిర్మాణం కోసం అంతర్గాం మండలం మొగల్ పహడ్ గ్రామం వద్ద అవసరమైన 606 ఎకరాల భూ సేకరణ కోసం ప్రిలిమినరీ ఎంజాయ్ మెంట్ సర్వే పూర్తి చేసి , నోటిఫికేషన్ విడుదల చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఎస్.టి.పి.పి. స్టేజ్ 2 పైప్ లైన్ కారిడార్ ఏర్పాటు కోసం రామగుండం మండలం మల్యాలపల్లి గ్రామం, అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామంలో 45 ఎకరాల భూ సేకరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఇప్పటివరకు ఎన్టిపిసి సంస్థ సేకరించిన 9543 ఎకరాల 10 గుంటల భూముల మ్యూటేషన్ ప్రక్రియ పూర్తి చేసి ధరణి పోర్టల్ లో రికార్డులను అప్ డేట్ చేయాలని అన్నారు. సింగరేణి ఆర్జి 1,ఆర్జి 2, ఆర్జి 3 పరిధిలోని పెండింగ్ భూ సేకరణకు సంబంధించి సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సర్వేయర్లను ఆదేశించారు. ఆర్జి 1 పరిధిలో ముంపు గ్రామమైన సింగిరెడ్డిపల్లి ఆర్ అండ్ ఆర్ ప్రక్రియ పూర్తి అవుతున్న నేపథ్యంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ఆర్జి 3 పరిధిలో ఉన్న బుధవారంపేట, రత్నాపూర్, అక్కెపల్లి, లద్నాపూర్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ స్థితిగతులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంథని ఆర్డీఓ హనుమా నాయక్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, సింగరేణి, ఎన్టీపీసీ, రెవెన్యూ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న అంతర్ రాష్ట్ర ముఠా అరెస్ట్

**సూర్య జగిత్యాల**

గంజాయి తరలిస్తున్న ఇద్దరు అంతర్ రాష్ట్ర సభ్యులు, ఓ స్థానిక వ్యాపారిని ధర్మపురి పోలీసులు అరెస్ట్ చేసినట్టు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 4 న ధర్మపురికి చెందిన బత్తిని చందు, గొల్ల వెంకటేష్, దుర్గం రాము పై ధర్మపురి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. అందులో బత్తిని చందు, గొల్ల వెంకటేష్లను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్కు పంపారు, అయితే దుర్గం రాములు పరారీలో ఉన్నాడు. నిందితుడు దుర్గం రాము ని పట్టుకునేందుకు యత్నిస్తుండగా ఈ నెల 10 న పక్కా సమాచారం మేరకు వల పన్ని నిందితునితో పాటు మరో ఇద్దరిని పట్టుకున్నారు. నిందితులు ధర్మపురికి చెందిన దుర్గం రాము, ఒడిస్సాకు చెందిన దినేష్ కుమార్, ఏపీకి చెందిన పురుషోత్తంను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. వారి వద్ద నుండి 6.03 కిలోల గంజాయి స్వాదీనం చేసుకున్నారు.లిజిల్లాలో అక్రమ గంజాయి పై జిల్లా పోలీస్ ఉక్కుపాదం. సమాజంలో డ్రగ్స్పై తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడ%శీ% జరుగుతుందని ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన కల్పించటం తో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీ (ఏడీసీ)లను ఏర్పాటు చేయడం జరుగుతు ందన్నారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి అక్రమ గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపడం జరుగుతుందన్నారు. గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, గంజాయి కొన్న, సేవించిన, రవాణా చేసిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో గంజాయికి సంబంది ,ంచిన సమాచారం పోలీస్ వారికి, డయల్ 100 కి సమాచారం అందించి గంజాయి రహిత జిల్లాగా మార్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ గంజాయిని పట్టుకోవడం లో ప్రతిబా కనబరిచిన డిఎస్పీ రఘు చందర్, ధర్మపురి సిఐ రామనర్సింహా రెడ్డి, ఎస్ఐలు ఉదయ్ కుమార్, సతీష్, పీసీలు బి.రమేష్ నాయక్ , బి.పూర్ణసాయి, ఎం.రమేష్ , రామ స్వామి, అశోక్ , ఎండి. సలీముద్దీన్, వెంకటయ్య, నవీన్, లను జిల్లా ఎస్పి అభినందించి రివార్డులు అందించారు.



# ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణ దరఖాస్తులకు ఆహ్వానం

## -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఔత్సాహికులు తమ ఆవిష్కరణల వివరాలు ఆగస్టు 3వ తేదీ వరకు పంపాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. గురువారం ఐ.డి.ఓ.సి కార్యాలయం తన ఛాంబర్లో ఇంటింటా ఇన్నోవేషన్ 2024 పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశం ఔత్సాహికులకు, విద్యార్థిని విద్యార్థులకు చక్కటి వేదికగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్రంలో ఇన్నోవేషన్, సృజనాత్మకతను ప్రోత్సహించడానికి, తెలంగాణలోని మొత్తం 33 జిల్లాలు ఒకేసారి ఆయా జిల్లాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శనను నిర్వహిస్తున్నాయని, ఈ ప్రదర్శన జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని, గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు , సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలు మొదలగునవి అంగీకరించబడతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన 6 వాక్యాలు, 2 నిమిషాల నిడివి గల వీడియో, ఆవిష్కరణ కు చెందిన 4 ఫోటోలు, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయసు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను 9100678543 నంబర్ కు వాట్సాప్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ ఆగస్ట్ 3 వరకు ఉందన, అందుకున్న దరఖాస్తుల నుండి మొదటి షార్ట్ లిస్ట్ తరువాత 5 ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డి.పి.ఆర్.ఓ.వి.శ్రీధర్, డిఆర్డిఓ శేషాద్రి,డి.ఈ.ఓ. రమేష్ కుమార్, ఈ.డి.యం.శ్రీనివాస్, జిల్లా కోఆర్డినేటర్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

పెద్దపల్లి

◆ రామగుండం ◆ ధర్మారం ◆ మంథని రూరల్

◆ 8ఇన్క్లైన్కాలనీ ◆ పాలకుర్తి ◆ అంతర్గాం

సిరిసిల్ల

◆ వేములవాడ ఆర్బి ◆ వీర్నపల్లి

కరీంనగర్

◆ కరీంనగర్ రూరల్ ◆ గంగాధర ◆ రామడుగు

జగిత్యాల

◆ పెగడపల్లి ◆ సారంగాపూర్

◆ జగిత్యాల రూరల్ ◆ మెట్పల్లి రూరల్ ◆ బుగ్గారం

అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి, 2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

సూర్య

ఆసక్తి గలవారు సంప్రదించగలరు
కరీంనగర్ యూనిట్ కార్యాలయం
రామకృష్ణ కాలనీ, తిమ్మాపూర్
సెల్: 94929 83400

# యావర్ రోడ్ విస్తరణ త్వరలోనే చేపడతాం..

## -మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణ ప్రధాన సమస్యల్లో ఒకటైన యావర్ రోడ్డు విస్తరణతో పాటు జగిత్యాల పట్టణాన్ని ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి చేపడతామని మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో మున్సిపల్ చైర్పర్సన్ నివాసంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ .. రోడ్ల విస్తరణలో గృహ యజమానులు దుకాణ సముదాయాల యజమానుల స్థలం కోల్పోతున్న వారి పరస్పర అంగీకారంతో పరిహారం చెల్లిపులతో రోడ్లు విస్తరణ చేపడతామని తెలిపారు.నూక పల్లి అర్బన్ హౌసింగ్ కాలనిలో 4000 ఇండ్లు నిరుపేదలకు వ్యక్తి గత ఇండ్లు మంజూరు చేశారని, ఇంకా అర్ధాంతరంగా నిలిచిపోయిన 1600 నిరుపేదల ఇండ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు కలిసి వినతి పత్రాన్ని అందజేశారనీ పేర్కొన్నారు. అతి త్వరలోనే మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చెప్పట్టి, నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు అందజేస్తామని తెలిపారు.గత ప్రభుత్వం రోడ్డు విస్తరణకు కావాల్సిన నిధులు సమకూర్చకుండ కేవలం మాటలతో కాలం వెళ్లదీసిందని అన్నారు. దీంతో రోడ్డు విస్తరణ సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్యే హయాంలో 4500 డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు.ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చొరవతో యావర్ రోడ్డు విస్తరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడమని పట్టణ అభివృద్ధికి రూ.100కోట్లయినా కేటాయిస్తామనీ ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. బుదవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ జగిత్యాల యావర్ రోడ్డు విస్తరణ కు 100 కోట్లు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కలిసి వినతపత్రం అందజేశారనీ తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో 10 యేండ్లు గా అపరికృషితంగా ఉన్న యావర్ రోడ్డు విస్తరణ అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు. ఇటీవలే ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసి యావర్ రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు పంపారని, 100 కోట్లు బడ్జెట్ కేటాయించాలని జిల్లా కలెక్టర్ కు సైతం వినతి పత్రం అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కల్లపల్లి దుర్గయ్య, నక్క జీవన్, వల్లపు రేణుక మొగిలి , దాసరి లావణ్య ప్రవీణ్, ఆల్లె గంగాసాగర్, ఫార్విన్ సుల్తానా కమల్ గాజుల రాజేందర్, నాయకులు పాల్గొన్నారు

## విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల మండలంలోని యూసఫ్ నగర్ గ్రామం లో ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ని 30 మంది విద్యార్థులకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ మెట్పల్లి వారి ఆధ్వర్యంలో ఉచితంగా లాంగ్ నోట్ బుక్స్, షార్ట్ నోట్ బుక్స్, పెన్నులు మరియు స్టేషనరీ అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న అరె రాజు ట్రస్ట్ సభ్యులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ సురేష్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సురేష్ గౌడ్ ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్ జన్మదినము సందర్భంగా విద్యార్థులకు నోటుబుక్స్ అందించడానికి ఆర్థిక సహాయం అందజేసిన ఆరె రాజు గార్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవన్ , ఫ్రెండ్స్ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు సురిగి శ్రీనివాస్ గౌడ్ , ఆరె రాజు, బన్నీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించిన మున్సిపల్ చైర్పర్సన్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని 15 ,16 వార్డులలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి గురువారం ఘనంగా బోనాలు తీశారు. జిల్లా కేంద్రంలోని పోచమ్మ ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ జెడ్పీ ఛైరపర్సన్ దావ వసంత సురేష్ హాజరై భోనం ఎత్తుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడి పంటలు సమృద్ధిగా పండాలని మొక్కులు చెల్లించుకున్నారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్స్, వార్డు సభ్యులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**సూర్య మల్యాల**



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు సందర్భంగా బిజెపి నాయకులు గురువారం మండల కేంద్రం అంగడి బజారులో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అంతకుముందు కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో బండి సంజయ్ కుమార్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. బిజెపి నాయకులు నేరెళ్ల శ్రావణ్ కుమార్. గాజుల మల్లేశం. సామ మైపాల్ రెడ్డి. పిల్లి రాజశేఖర్. కొక్కెర మల్లేశం యాదవ్. కొణిదెల రాజన్న. రాచర్ల రాములు. కోన శీను. బొడిగె సురేష్. బూత్ అధ్యక్షులు పోరండ్ల మహేష్. నీలం రవి. నక్క ఆనందం. ముత్యాల మధు. సోనాకుల శ్రీనివాస్. జవ్వాజి రాజ్ కుమార్. బండారి రాజు. సంకుర్తి వేణు. బాలగంగాస్వామి. బండారు వేణుగోపాల్. గవాస్కర్. ఇట్ రెడ్డి లింగారెడ్డి .గోపిరెడ్డి. గొర్రె గంగన్న. పొనుగంటి గౌతం. తదితరులుపాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి

### - మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్

**సూర్య ధర్మపురి**



స్థానిక ఎస్ హెచ్ గార్డెన్స్ లో నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్ కోరారు. నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మునిసిపల్ పరిధిలోని ఏడవ వార్డు కౌన్సిలర్ వేముల నాగలక్ష్మీ ఆధ్వర్యంలో సన్ షైన్ హాస్పిటల్, కరీంనగర్ వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ధర్మపురి నియోజకవర్గ శాసన సభ్యులు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని ధర్మపురి పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని, వివరాలకై ఈ క్రింది ఫోన్ నెంబర్లను 9948074036,9490531020. సంప్రదించాలని సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బిపి చెకింగ్, జి ఆర్బిఎస్, ఈసీజీ, టూడీఈకో, అవసరమైన పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేయబడునని తెలిపారు.

## వైభవంగా జగన్నాథ రథయాత్ర

### -ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

**సూర్య జగిత్యాల**



ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ జగన్నాథ రథయాత్రను జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావసంత సురేష్ గురువారం ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..రథయాత్ర పట్టణంలోని టౌన్ హాల్ నుండి ప్రారంభమై పురవీధుల గుండా శోభాయమానంగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హరే రామ, హరే కృష్ణ అంటూ భక్తి పారవశంగా పారాయణం చేశారు. స్వామివారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రథం వెళ్ళే దారిలో రహదారి మీద భక్తులు ముగ్గులు వేసి రథ యాత్ర సాగించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ , భక్తులు , ఇస్కాన్ టెంపుల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ

**సూర్య కోరుట్ల టౌన్**



సిద్దిపేటలోని న్యాయవాదిపై పోలీసులు అకారణంగా దాడిని నిరసిస్తూ గురువారం కోరుట్ల న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్ మాటాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అడ్వాకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్ తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో సుతారి శ్రీనివాస్,తోట ఆంజనేయులు,గోనె రాజేష్ ఖన్నా, సదశివా రాజ్, తోకల రమేష్,చిలువేరి రాజశేఖర్,మద్దుల రోజా,రాచకొండ రోజా, కొంపల్లి సురేష్,సీనియర్ మరియు జూనియర్ న్యాయవదులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా బుక్స్, స్టేషనరి అందజేత

**సూర్య కోరుట్ల రూరల్**



కోరుట్ల మండలంలోని యూసఫ్ నగర్ గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ మేటుపల్లి ఆధ్వర్యంలో ఉచితంగా లాంగ్ నోట్ బుక్స్, షార్ట్ నోట్ బుక్స్, పెన్నులు మరియు స్టేషనరీ గురువారం అందించారు. ఆరె రాజు జన్మదిన సందర్భంగా ఆర్థిక సహాయం చేసినట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ సురేష్ గౌడ్ వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవన్ గారు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు సురిగి శ్రీనివాస్ గౌడ్ , ఆరె రాజు, బన్నీ, సురేష్ గౌడ్, శ్రీనివాస్ లతో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్లను గ్లాసులను పంపిణీ

**సూర్య మల్యాల**



మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో 30 మంది విద్యార్థులకు ప్లేట్లను, గ్లాసులను గురువారం నల్లపు మల్లేశం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రం రాజు, ఉపాధ్యాయులు కిషోర్ కుమార్, అంగన్వాడి కార్యకర్త శోభారాణి నాయకులు వీరబత్తిని ప్రతాపు, జీవన్ ,పుష్ప నాదం, శ్రీనివాసు, హరినాథ్ గణేష్ .రాజేంద్రర్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా రథోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండ లంలోని రేచపల్లిలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ జగన్నాథ స్వామి ఆల యంలో జగన్నాథ స్వామి ఉత్సవాల భాగంగా చివరి రోజు అయిన గురు వారం రథోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి ఆలయం నుండి గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మంగళహారతులు తో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండ్ర రామచంద్రారెడ్డి, స్థానిక ఎస్సై దత్తాద్రి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎడమల జయ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసి బుక్య లావణ్య రాథోడ్, ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు రామాచార్యులు, స్థానిక నాయకులు బేర మహేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరగకుండా ముందస్తు ఫ్లెక్సీలు ఏర్పాటు

**సూర్య,రాయికల్**




ప్రయాణికులకు ఏలాంటి ప్రమాదాలు జరగకుండా రాయికల్ పట్టణం లోని స్థలాలలో ప్రమాద హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు రాయికల్ ఎస్సై టి.అశోక్ తెలిపారు.రాయికల్ పట్టణం లోని ఇటిక్యాల రోడ్డుకు ఉన్న వాగుకు ఇరువైపుల దిమ్మెలకు ప్రమాద హెచ్చరికలు తెలిపే రేడియం తో పాటు,వాగుకు ముందర రోడ్డు ప్రమాదకరంగా ఉంది,నెమ్మదిగా వెళ్లండి అనే ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.ప్రయాణికులు సూచిక బోర్డులను దృష్టిలో ఉంచుకొని ,ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలి

**సూర్య జగిత్యాల**



పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని ,అలాగే బీసీల సామాజిక రక్షణ కోసం బీసీ చట్టం తీసుకురావాలని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కేంద్ర ప్రభుత్వంను కోరారు. గురువారం జిల్లా కేంద్రం లో టీ బీసీ జేఏసి జిల్లా స్థాయి సమావేశం సంఘ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు, జనాభా గణనలో బీసీ కుల గణన, పంచాయతీ రాజ్ సంస్థలో బీసీ రిజర్వేషన్లు పెంచాలని ,రిజర్వేషన్లకు రాజ్యాం గ భద్రత ,బీసీ ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్లు, అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లను 100 శాతం పెంచాలని ,బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వాన్ని కోరారు.ఈ అంశాలపై జిల్లా కమిటీ తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి విజయ్, ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్,జిల్లా నాయకులు ములస్తం శివప్రసాద్,క్యాస రగునందన్ రెడ్డి,వెల్మల ప్రకాష్ రావు, పుప్పాల నర్సింగా రావు,మారిశెట్టి ఆశోక్, దిండిగాల విట్టల్, సత్యనారాయణ, కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ,సింగం పద్మ,, పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా అవగాహన ర్యాలీ

**సూర్య, జమ్మికుంట రూరల్**

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రపంచ జనాభా దినోత్సవం అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రతి ఏటా జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వపి ంచారు. ప్రపంచ జనాభాలో పెరుగుతున్న సవాళ్లు, ప్రభావాలపై అవగాహన పెంచడానికి ఉద్దేశించిన ప్రపంచ వావిలాల పి.హెచ్.సి డాక్టర్ ఫరహానుద్దిన్ తెలిపారు. పెరుగుతున్న జనాభా చాలా ఆందోళన కలిగించే విషయంగా అందుకే ప్రపంచ జనాభాకు సంబంధించిన కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం, పేదరికం, మాతృ ఆరోగ్యం, మానవ హక్కులు వంటి జనా



భా సమస్యలపై ప్రజలకు అవగాహన పెంచడమే ప్రపంచ జనాభా దినోత్సవ లక్ష్యం అని, సామాజిక, ఆర్థిక, పర్యావరణ సమస్యలను విశ్లేషించడానికి ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటారని ఆయన తెలిపారు. అధిక జనాభాతో పలు సమస్యలు వస్తున్నాయని ఒక దేశ ప్రగతి అభ్యున్నతి ఆ దేశ జనాభా పై ఆధారపడి ఉంటుందని, కుటుంబ నియంత్రణ, మహిళా సాధికారత, విద్యను ప్రోత్సహించడం వంటి సేవలకు ప్రాముఖ్యతను అందించడం, జనాభా పెరుగుదలను నియంత్రించడానికి ముఖ్యమైనవని అవగాహన కల్పించడం జరిగింది. వరల్డ్ పాపులేషన్ డే సెలబ్రేషన్స్ లో భాగంగా జులై 11 నుంచి 24వ తేదీ మధ్యన హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ లో ఫ్యామిలీ ప్లానింగ్ సర్వీసెస్, ఎన్ఎస్వి టూబెక్టేమి ఆపరేషన్ లు చేయడం జరుగుతుందని, దీనికి సంబంధించి సర్వే ఆశాల ద్వారా జరుగు తుందని, అర్హులైన దంపతులు నమోదు చేసుకొని ఫ్యామిలీ ప్లానింగ్ సర్వీసెస్ ను సద్వినియోగం చేసుకోగలరని, ఈ అవగాహన ర్యాలీ లో వైద్యులు ఫరహానుద్దీన్, విజయ్ కుమార్, మహోన్నత, సంధ్యారాణి, కార్తీక్, హిమబిందు, శంకర్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, సూపర్వైజర్స్ స్వరూప, రత్నకుమారి, అరుణ, సదా నందం ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల కుట్ర

**సూర్య చిగురుమామిడి**



డీఎస్సీ పరీక్ష వాయిదా వేయాలనే ఆందోళన వెనుక కోచింగ్ సెంటర్ల యాజమాన్య మాఫియా హస్తం ఉందని కాంగ్రెస్ పార్టీ జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ తీవ్రంగా విమర్శించారు. బిఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు కుట్ర పూరితమైన నిరసన కార్యక్రమాలు చేయిస్తున్నారని, కొంత మంది బిఆర్ఎస్ నాయకులు నిరుద్యోగుల ముసుగులో విద్యార్థి సంఘాల ఆందోళనలకు ఊతమిస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల కాలములో నోటిఫికెషన్లు వేయక, ఉద్యగ ఖాళీలు భర్తీ చేయక నిరుద్యోగుల జీవితాలను నిర్వీర్యం చేసిన సంగతి మర్చిపోరాదన్నారు. గ్రూప్ 1 నోటిఫికేషన్ వేస్తె పేపర్ లీక్ అయ్యి వేలాది మంది విద్యార్థుల మనో వేదనకు కారణమయ్యారన్నారు. గత ప్రభుత్వం ప్రకటించిన కేవలం 5,089 ఖాళీలను ముఖమంత్రి రేవంత్ రెడ్డి 11,062 పెంచి మెగా డీఎస్సీగా ప్రకటించారన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే గ్రూవ్ 1, 2, 3 పరీక్షలకు నోటిఫికెషన్లతో పాటు 30వేలకు పైగా ఉద్యోగాల భర్తీ చేస్తుందన్నారు. పదేళ్ల పాటు ఒక్క ఖాళీ కూడా భర్తీ చేయని ప్రభుత్వం మీదైతే, అనతి కాలములోనే 30 వేల పోస్టులు భర్తీ చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు నిర్వహిస్తున్న డీఎస్సీ వాయిదా వేయమనడంలో ఆంతర్యమెంటని, కోచింగ్ సెంటర్లకు లక్షలాది రూపాయలను దోచిపెట్టడమేనా అని అన్నారు. ఉద్యోగాల భర్తీ గురించి, నిరుద్యోగ యువత ఉపాధి గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. కనుమరుగవుతున్న పార్టీ ఉనికి కోసం ప్రాచుర్యం కోసం నిరుద్యోగ యువకుల భావోద్వేగాలతో ఆడుకోవడం సరికాదన్నారు. నిరుద్యోగుల పట్ల బిఆర్ఎస్ నాయకుల కపట ప్రేమను తెలంగాణ సమాజం నిషితంగా గమనిస్తుందన్నారు.

## ఘనంగా కేంద్ర మంత్రి పుట్టినరోజు వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో ఘనంగా నిర్వహించారు.బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మానగర్ లోని మానసిక వికలాంగుల పాఠశాలలో పిల్లలకు పండ్లు పంపిణి చేసారు.పార్టీలకతీతంగా ప్రజల ఆశీస్సుల వల్ల బండి సంజయ్ కి అత్యధిక మెజారిటీ వచ్చిందని అందుకే కేంద్రంలో మంత్రి పదవి లభించందని అధ్యక్షులు పేర్కొన్నారు. భవిష్యత్ లో ఉన్నంతంగా ఎదగాలని కొనియాడారు.మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,జిల్లా ఈసీ మెంబర్ చింతం శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి బిజెవైమ్ మండల అధ్యక్షులు గడ్డం అరుణ్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుర్శెట్టి రమేష్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, వేల్పుల ఓదెలుయాదవ్ రేగూరి సుగుణాకర్ సూద్దాల సతీష్, పడాల అనిల్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.



## వరి నాట్లు ఆలస్యమైతే చీడపీడల ముప్పు

**సూర్య సెంటినరీ కాలనీ**

వరి నాట్లు ఆలస్యమైతే చీడపీడల ముప్పు కలుగుతుందని కమాన్పుర్ మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ అన్నారు.మండలంలోని వరి నారు మడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు అవగాహన కల్పించారు. ఖరీఫ్ వరి సాగుకు రైతులు సిద్దమయ్యారని, సాగునీటి వసతి ఉన్న రైతులు ఇప్పటికే చాలా వరకు వరి నారుమళ్లు పోసుకున్నారన్నారు. మంచి వర్షాల కోసం మిగతా రైతులు ఎదురు చూస్తున్నారన్నారు. అయితే నారు ఆరోగ్యంగా పెరిగి, 25 నుంచి 30 రోజుల్లో నాటుకు అందిరావాలంటే.. మేలైన యాజమాన్యం తప్పనిసరి అన్నారు. ఎత్తుమళ్లలో విత్తనం పోసిన తర్వాత నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉంటే విత్తనం మురిగిపోతుందన్నారు. మడుల మధ్య కాలువలు ఏర్పాటు చేసుకుంటే నీరు నిల్వ ఉండదని అన్నారు. ఏ కారణం చేతనైనా పోషకాలను సకాలంలో అందించని రైతాంగం, పిచికారీ రూపంలో అందిస్తే మంచిదన్నారు. జూన్- 20 వ తేదీ నుంచి జూలై-15 వ తేదీ వరకు నార్లు పోయడం పూర్తి కావాలని, ఒక వేళ ఆలస్యమైతే జూలై నెలాఖరు వరకు నార్లు పోసుకోవచ్చున్నారు. ఆ తర్వాత నార్లు పోయడం వల్ల చీడపీడలు ఆశ్రయించే అవకాశాలుంటాయని, చీడ పీడలు ఆశించినప్పుడు వ్యవసాయాధికారుల సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అనవసరంగా రసాయన మందులు వాడటం వల్ల భూసారం తగ్గుతుందన్నారు. వీలైనంత మేర సేంద్రియ ఎరువులు మాత్రమే వాడాలని సూచించారు.

## బడుగు బలహీనవర్గాలకు నాయకునికి రెండవసారి పట్టాభిషేకం

**కేంద్ర మంత్రి పుట్టిన రోజు సందర్భంగా నోట్ బుక్కుల పంపిణీ**

**సూర్య - కథలాపూర్**

బడుగు బలహీనవర్గాల నాయకుడు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి కరీంనగర్ పార్లమెంటు ప్రజలు రెండవ సారి పట్టాభిషేకం చేశారని కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సిరికొండ పాఠశాలలో గురువారం బిజెపి పార్టీ అధ్యక్షుడు కంటే సత్యనారాయణ ఆద్వర్యంలో మొక్కలను నాటి విద్యార్థులకు నోట్ బుక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు కోసం అనేక ఉద్యమాలు చేసిన బండి సంజయ్ ని ప్రజల రెండవసారి గెలిపించి పార్లమెంటుకు పంపారని, ఆయన మంత్రి గా భాధ్యతలు చేపట్టి రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి పనుల్లో పాల్గొంటున్నారని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో, భగవంతుని కృప తో ఆయన మరొన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. అంతకుముందు అయన పుట్టిన రోజు సందర్భంగా కేకు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాచమడుగు వేంకటేశ్వర రావు, మల్యాల మారుతి,కాసోజి ప్రతాప్, తోట గంగారెడ్డి పటేల్, గంగ్ర విజయ్ రావ్, సిరిమల్లె రాజశేఖర్, మేడి చేలిమెల రవీందర్, వెంకటేష్, అల్గోటు ప్రమోద్, వద్దేటి సునీల్, ప్రవీణ్, కమలాకర్ తదితరులు ఉన్నారు.



## ఈత వనాల పెంపకంతో గౌడ కులస్తులకు జీవనోపాధి.

**సూర్య,రాయికల్**



ఈతవనాల పెంపకంతో గ్రామం లోని గౌడ కులస్తుల జీవనోపాధి మెరుగుపడుతుందని జగిత్యాల ఆబ్కారీ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వేశ్వర్ అన్నారు.గురువారం రాయికల్ మండలంలోని ఇటిక్యాల గౌడ కులస్తుల తో కలిసి 75వ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా చింతలచెరువు కట్టమీద ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ కులస్తులు పరస్పర సహకారంతో నాటిన ఈతమొక్కలను సంరక్షించాలని కోరారు. గీత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ఆబ్కారీ శాఖ ఈతవనాల పెంపుకై ప్రత్యేకంగా దృష్టి సారించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆబ్కారీ ఎస్సై స్వప్న, సిబ్బంది,గౌడ సంఘం అధ్యక్షులు జవ్వాజి నరస గౌడ్,ఉపాధ్యక్షులు అనుపురం సత్తయ్య గౌడ్,నాయిని ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల ప్రగతిపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని అధికారులను ఆదేశించారు. ప్రతి వారం పనులపై సమీక్ష జరుగునని సంబంధించిన ఇంజనీర్లు జియో టాగింగ్ ఫొటోల తో హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఇన్చార్జి అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, జిల్లా విద్యాధికారి బి జగన్మోహన్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఈఇ , ఏఈలు, ఎంపీడీవోలు ఎంఈఓ లు పాల్గొన్నారు.




## ఘనంగా సత్య ప్రసన్న రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి జన్మదిన వేడుకలు హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నాయకురాల్లు లంకదాసరి లావణ్య, ఆలేటి సుశీల, కొడం రజిత, పుష్పలత, పుల్ల రాధ, మల్లీశ్వరీ, రేణుకా, సొల్లు సునిత, స్వరూప, సునిత, కడారి తిరుమల, లక్ష్మీ, రిబ్కా, ఖరీమా, మానస, సొల్లు హైమావతి, నాయకులు సొల్లు బాబు, మిడిదొడ్డి రాజు, ఎండి. అఫ్సర్, బండారి సదానందం, ప్రవీణ్, రియాజ్, చాంద్ పాషా, ఇంద్రసేనారెడ్డి, ఐలయ్య, తిరుపతి, కిషోర్, కిరణ్, రాకేష్ పాల్గొన్నారు.

## కుక్కల దాడితో లోయర్ మానేరు డ్యాంలో నీట మునిగిన 100 గొర్రెలు

**- 30గొర్రెలు మృతి.... 70గొర్రెలను రక్షించిన స్థానికులు**

**సూర్య గన్నేరువరం**



కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం మైలారం గ్రామ శివారులోని లోయర్ లోయర్ మానేరు డ్యాం పరిసర ప్రాంతంలో మైలారం గ్రామానికి చెందిన మర్రి తిరుపతి, పేరం ముత్తయ్య , మడికంటి అశోక్ కు చెందిన సుమారు 200 వందల గొర్రెలు లోయర్ మానేరు డ్యాంలో పరిసర ప్రాంతానికి మేపడానికి తీసుకొని వెళ్లారు.మధ్యాహ్నం సమయంలో భోజనం చేస్తుండగా కుక్కల గుంపు దాడి చేయడంతో లోయర్ మానేరు డ్యాంలోకి సుమారు 100గొర్రెలు నీళ్లలోకి వెళ్లాయి.స్థానికంగా ఉన్న ముదిరాజ్ సోదరులు స్థానిక యాదవ సోదరుల సహాయంతో సుమారు 70 గొర్రెలను ఒడ్డుకు చేర్చారు .30గొర్రెలు నీట మునిగి చనిపోయాయి... మూడు లక్షల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా యాదవులు కంటతడి పెట్టారు.తమకు జీవనాధారమైన గొర్రెలు తమ కళ్ల ముందే చనిపోవడంతో తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని తమను ప్రభుత్వం ఆదు కోవాలని కోరారు.

# ఘనంగా కొండూరి రవీందర్ రావు జన్మదిన వేడుకలు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలో న్యాప్స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు 73వ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. సెస్ డైరెక్టర్ గౌరీ నేని నారాయణరావు మండల పార్టీ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ నాయకులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కొండూరి రవీందర్ రావు ఆయురారోగ్యాలతో జీవించాలని ఇంకా మంచి ఉన్నత పదవులలో ఉంటూ ప్రజలకు ఎల్లవేళలా సేవ చేయాలని ఆకాంక్షించారు.

**- సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు...**

న్యాప్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని గోరంటాల గ్రామంలోని సాయిబాబా ఆలయంలో బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు మండల పార్టీ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ మాజీ జెడ్పిటిసి కొమిరిశెట్టి విజయ - లక్ష్మణ్ నాయకులు వంగ సురేందర్ రెడ్డి ప్యాక్స్ వైస్



చైర్మన్ ఎర్ర రామాంజనేయ గౌడ్ నేతలు లింగన్నగారి దయాకర్ రావు గంధ్యడపు రాజు కమ్మరి రాజారాం గోగు లింగంయాదవ్ హనుమంత రెడ్డి ఎగదండి స్వామి ఎడబోయిన రాజు అల్లే సత్యం గడ్డి హరీష్ పంపరి మహేష్ పిట్ల శ్రీమతి వహీద్ బండ రమేష్ కొత్తపల్లి శ్రీనివాస్ శివయ్య పిట్లబాబు వికాస్ లతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కొండూరి'కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు...**

గంభీరావుపేట మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరి రవీందర్ రావు ను హైదరాబాదులోని తన నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాకప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడూ ఉండాలని మరింత ఉన్నత పదవులు చేపట్టాలని ప్రజలకి సేవ చేయాలన్న సంకల్పం మరింత పెరగాలని ఆకాంక్షించారు. భగవంతుడి దీవెనలతో మీరు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరారు. నాయకులు అల్లేసత్యం, గడ్డి హరీష్, అభిలాష్ ఎగదండీ రవి సుధాకర్ లు ఉన్నారు.



# పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి

**-కలెక్టర్‌కు వినతిపత్రం**

**సూర్య బోయినపల్లి**



బోయిన్పల్లి మండల మాజీ సర్పం చులు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు, డిపిఓ, ఎంపీడీవో జయ శీలకు మాజీ సర్పంచులు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా మాజీ సర్పంచులు మాట్లా డుతూ గత ప్రభుత్వం లో గెలిచినప్పటి నుండి గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా మండల స్థాయి అధికారులు జిల్లా స్థాయి అధికారులు సూచించిన విధంగా గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ అప్పులు చేసి పనులు చేశామని కానీ ఇప్పటివరకు బిల్లులు రాక అరి గోస పడుతున్నామని ఎంపీడీవోకు విన్నవిం చుకున్నారు. గెలిచినా 9 నెలల వరకు చెక్ పవర్ ఇవ్వలేదని అయినా గ్రామా లను అభివృద్ధి పథంలో నిలిపామని తర్వాత కరోనా కష్ట కాలంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ గ్రామాల లో సమస్యలు లేకుండా చూసామని అన్నారు అధికారులు మెడ పై కత్తి పెట్టిన విధంగా పనులు చేయించుకున్నారని అధికారుల ఒత్తిడి తాళలేక అప్పులు చేసి పనులు చేశామని పనులు చేసి రెండేళ్లు పూర్తి అయిన ఇప్పటివరకు బిల్లులు రావడంలేదని అన్నారు. మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కామని కానీ మేము చేసిన పనులకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని అన్నారు. ఒక్కొక్క సర్పంచ్లకు 10 లక్షల నుండి 30 లక్షల వరకు పెండింగ్ బిల్లులు రావాల్సి ఉన్నదని వెంటనే ప్రభుత్వం ఆ బిల్లును మంజూరు చేసి తమని రోడ్డు మీద పడకుండా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచులు చిందం రమేష్, బూర్గుల నందయ్య, కన్నం మధు, ఇల్లందుల శంకర్, వంగపల్లి సత్యనారాయణ రెడ్డి,గుంటి శంకర్ , అక్కనపల్లి కరుణాకర్,కొప్పుల స్వామి,జూలపల్లి అంజన్ రావు,ఆరేపల్లి రాజు, ల్యాధ రమేష్, రంగి తిరుపతి, గుడ్ల శ్రీనివాస్ లుఉన్నారు.

# చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో పాదరక్షలు పంపిణీ

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సభ్యులు గొంగళ్ళ శ్రీదేవి-రవికుమార్ దంపతుల కుమారుడు మణిదీప్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయించి 60 మంది పేదలకు రాజన్న, భీమన్న,సాయిబాబా ఆలయం వద్ద ఉన్న పేదలకు యాచకులకు అన్నదానంతో పాటు పాదరక్షలు పంపిణీ చేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా పాదరక్ష గ్రహీతలు,చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మాస్టర్ మనిదీప్ ఆయురారోగ్యాలతో,సంతోషంగా ఉండాలని, ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీస్సులు అందించారు.



# ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య, వేములవాడ టౌన్**



తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్ పర్సన్‌గా మానాల మోహన్ రెడ్డి పదవీ స్వీకార కార్యక్రమంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేడు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో అంతరాయం

**సూర్య బోయినపల్లి.**

33/11 కే వి బోయినపల్లి మండలం మల్కా పూర్ సబ్ స్టేషన్ లో మెంటెనన్స్ ఉన్నందున ఆయ సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు మల్కపూర్, తడగొండ , అనంత పల్లీ , నల్లగోండ తిప్పయిపల్లి గల గ్రామాల్లో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపవేయడం జరుగుతుంది. వినియోగ దారులు సహకరించగలరనీ విద్యుత్ ఏ ఈ ప్రశాంత్ ప్రకటన ద్వారా తెలిపారు.

# న్యాయవాదిపై దాడి అప్రజాస్వామికం

**-దాడికి నిరసనగా కోర్టు విధుల బహిష్కరణ**

**-బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం**

**సూర్య, వేములవాడ టౌన్**



న్యాయవాదిపై పోలీసుల దాడికి నిరసనగా వేములవాడ కోర్టు విధులను గురువారం బహిష్కరించి, కోర్టు ప్రధాన ద్వారం ముందు నిరసన వ్యక్తం చేసినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ సిద్దిపేట కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాది రవి కుమార్ ఓ కేసు విషయమై క్లైంట్ తరఫున మాట్లాడడానికి సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ కి వెళ్ళగా, అక్కడ విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ ఉమారెడ్డి న్యాయవాదిపై దాడి పాల్పడడం అప్రజాస్వామికమని, దాడికి పాల్పడిన ఏఎస్సైని సస్పెండ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని, పోలీసు ఉన్నతాధికారులను కోరారు. ఈ మధ్యకాలంలో న్యాయవాదులపై దాడులు ఎక్కువయ్యాయని,కేంద్ర ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ కొరకు,రక్షణ చట్టాన్ని తీసుకువచ్చి వెంటనే అమలు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్,విద్యాసాగర్ రావు, పెంట రాజు,కిషోర్ రావు, మాదాసు దేవయ్య,గడ్డం సత్యనారాయణరెడ్డి,రేగుల రాజ్ కుమార్,గుజ్జే మనోహర్, నాగుల సంపత్,తాహిర్ పాష, పరశు రాములు,కనికరపు శ్రీనివాస్,అనిల్ కుమార్, అజేయ్ ,నాగేందర్ ,తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులపై లాఠీ-చార్జీని ఖండిస్తూ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని శాంతియుతంగా నిరసన చేస్తున్న నిరుద్యోగులు,విద్యార్థుల మీద దాడిని నిరసిస్తూ జిల్లా కేంద్రంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో మోకాళ్ళ పైన కూర్చొని,నోటికి గుడ్డను కట్టి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్లకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగా మెగా డీఎస్సీ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వదిలి నిరుద్యోగ అభ్యర్థుల అభ్యర్థనలు పట్టించుకోని డీఎస్సీలో ఉద్యోగ పోస్టులు పెంచాలని శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేస్తున్న నిరుద్యోగుల, విలేకరుల పైన లాఠీచార్జ్ చేయడం సిగ్గుచేటని అన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను, విలేకరులను వెంటనే విడుదల చేసి,వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగు లకు బిఆర్ఎస్ విద్యార్థి విభాగం తరపున మద్దతు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్,నాయకులు ఒగ్గు అరవింద్,కోడం వెంకటేష్,శ్రీనివాస్,తిరుపతి, పోతర్ల వంశీ,కోడి రోహిత్,బిట్ల రవితేజ,నరేష్, సందీప్,తదితరులు పాల్గొన్నారు.

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

**- పెద్ధపెల్లి ఎంపి గడ్డం వంశీ**



**సూర్య ధర్మపురి**

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత మన పైన ఉందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి ధర్మపురి పట్టణంలోని అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొని మొక్కలు నాటాలని సూచించారు. ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుంద'ని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 46 లక్షల మొక్కలు నాటడానికి ప్రభుత్వం సంకల్పించడం జరిగిందన్నారు. ప్రజలు కోరుకున్న విధంగా పూలు, పండ్ల మొక్కలని పంపిణీ చేయడం జరుగుతుందని వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలని అన్నారు. పెద్దపెల్లి ఎంపి గా గెలుపొం ది మొదటిసారి ధర్మపురికి వచ్చిన గడ్డం వంశీని స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 75 వ ఇందిరా వన మహోత్స వంలో భాగంగా జిల్లా కలెక్టర్ తో కలిసి ధర్మపురిలోని స్థానిక బస్ స్టాండ్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, కుంట సుధాకర్, సీపతి సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్త కుటుంబానికి పరామర్శ

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్త వారం రోజుల క్రితం గుండెపోటుతోమరణించగా కార్యకర్త కుటుంబానికి బిజెపి నాయకులు పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎక్కాలదేవి మహేష్ యాదవ్ రూ.3500 లు కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. బిజెపి సీనియర్ నాయకులు పత్తి స్వామి రాజ్ సర్వోత్తం, నర్సింలు ఉన్నారు.

ఘనంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి

# బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

## - నాంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రోజున రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్ నాంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భగత్ నగర్ భగత్ సింగ్ చౌరస్తా లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి , మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు , మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్ ,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్ , నాయకులు సర్దార్ బల్బీర్ సింగ్,గుంజేటి శివకుమార్, తోటఅనిల్ , మాసం గణేష్ , పురం హరి ,గాజుల వేణుగోపాల్ ,రాజేందర్ నాయక్ ,నల్లవెల్లి భాస్కర్,,అందె మహేష్ ,నాంపల్లి రమేష్ ,బొడ్ల శ్రవణ్, చెట్ల తిరుపతి,గున్నాళ్ళ కన్నాంబ ,ప్రేమలత ,రేణుక,తిరుమల పాల్గొన్నారు..

**రేరెడ్డి బాలు ఆధ్వర్యంలో అన్నదానము...**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి నేత రేరెడ్డి బాలు ఆధ్వర్యంలో సుష్మాస్వరాజ్ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు భాససత్యనారాయణ రావు , స్టేట్ కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, వెస్ట్ జోన్ అధ్యక్షులు



నరహరి లక్ష్మారెడ్డి, దయ్యాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**మొక్కలు పంపిణీ చేసిన కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబలశ్రీనివాస్...**

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ మొక్కలను పంపిణీ చేశారు. కరీంనగర్ పట్టణంలోని వివిధ ప్రాంతాలలో బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు.





## తెలంగాణ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ఐతే ప్రకాష్ రెడ్డిని హైదరాబాద్ లో గురువారం కాంగ్రెస్ నాయకులు కలిశారు. శాలువా, పూలమాలలతో సన్మానించి బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏలువాక ఓదెలు, సూర సమ్మయ్య, అసం శ్రీనివాస్, మంథని బానయ్య, మల్లేపల్లి స్వామి, తోడేటి శీను, చింతల చంద్రయ్య, తదితరులు ఉన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్ గా విధులలో చేరిన మానస

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం డిప్యూటీ తహసీల్దార్ గా యజ్ఞంబట్ల మానస గురువారం విధులలో చేరారు. ఆమె ప్రస్తుతం మంథని ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆమెను రామగిరి రెవెన్యూ కార్యాలయానికి బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న అన్నపరెడ్డి రాకేష్ ను పెద్దపల్లి జిల్లా పౌరసరఫరాల కార్యాలయం కు బదిలీ చేశారు. మానస బదిలీ ఉత్తర్వులను తహసీల్దార్ బొర్కారి రామచంద్రరావుకు అందించి విధులలో చేరగా, స్థానిక సిబ్బంది అభినందనలు తెలిపారు. మరో డిప్యూటీ తహసీల్దార్ ఎండి షఫీ ని కలెక్టర్ కార్యాలయం నుండి ముత్తారం కు, కే.అజయ్ ని మంథని ఆర్డీవో కార్యాలయం కు బదిలీ చేశారు.



## గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు

### -సిమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్.

**సూర్య, సెంటినరీ కాలనీ**

గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని రామగుండం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (సిమ్స్) ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్ అన్నారు. గురువారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద సిమ్స్ ఆధ్వర్యంలో "దత్తత కార్యక్రమం " ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వపరంగా సేవ చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ వైద్యశాలలో అన్ని వసతులు ఉన్నాయని అలాగే రామగుండం సింగరేణి మెడికల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ లో అన్ని రోగాలకు సంబంధించిన వైద్యం చేయబడుతుందని అన్నారు. మాతా శిశు లాంటి వైద్య సేవలు సైతం బీదవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అలాగే అన్ని వసతులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నాయని ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి దుబార ఖర్చులు చేయకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ అప్పారావు మండల ప్రత్యేక అధికారి జిల్లా వ్యవసాయ అధికారి డి ఆదిరెడ్డి మండల తహసీల్దార్ ఆరిపోద్ది న్ ఆధ్వర్యంలో నిర్వహించగా అలాగే వైద్యులు విజిథ్ గోపికృష్ణ రాజీవ్ అవినాష్ శ్రీనివాస్ అఖిల్ రాసన్ ర్ఘూన్సీ రాజు తదితరులు ఆర్థో పీడియాట్రిక్ జనరల్ సర్జన్ వారు సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే సిమ్స్ లో విద్యనభ్యసించుచున్న శిక్షణ డాక్టర్లు వైద్య సేవలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, ఇన్చార్జి ఎంపీడీవో శేషయ్య సూరి, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి, మాజీ సర్పంచ్ నీలం సరిత శ్రీనివాస్, ఎమ్మెస్ డబ్ల్యూ రవీందర్, నాగరాజు, గ్రామ కార్యదర్శి మారుతి తో పాటు వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత పై అవగాహన

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని నాగారం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ క్షేత్ర స్థాయి సందర్శన చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ పచ్చి రొట్ట ఎరువుల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ వేసవిలోనే పచ్చిరొట్ట ఎరువు పంటల విత్తనాలు సబ్సిడీపై అందించి ప్రోత్సహిస్తుందన్నారు. నేల సారం పెంచుకోవడానికీ పచ్చిరొట్ట విత్తనాలు సాగు చేయడం ఎంతో ఉపయోగంగా వుంటుందని ,పచ్చి రొట్ట ఎరువుల వాడటం వల్ల భూమిని సారవంతం అవుతుందని తెలిపారు. తద్వారా నాణ్యమైన దిగుబడులు పొందేందుకు ఎంతగానో దోహద పడతాయని అన్నారు. జీలుగ మొక్కలు పూత దశకు చేరుకున్నాక మొక్కలను మొదళ్ల వద్ద కత్తిరించాలని, ఆ తదుపరి రోటవేటర్‌ను ఉపయోగిస్తే జీవ పదార్థం వేగంగా కుళ్ళి పోతుందన్నారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని 15 నుంచి 25 శాతం వరకు తగ్గిస్తుందని, జీలుగ నేల స్వభావానికి అనుగుణంగా పచ్చిరొట్ట ఎరువుల సాయం తో భూమిని సారవంతం చేసుకోవచ్చని సూచించారు. పశువుల పేడ కంటే పచ్చిరొట్ట పదిరెట్లు ఎక్కువగా భూమిని సారవంతం చేస్తుందని అన్నారు.

## చార్టెడ్ అకౌంట్ లో ఉత్తీర్ణత సాధించిన రామాజీపేట విద్యార్థినీ

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన అంబల్ల రాజరెడ్డి–సులోచన ల కుమార్తె అంబల్ల అర్చన చార్టెడ్ అకౌంట్(%జూ%) లో ఉత్తమ శ్రేణి లో ఉత్తీర్ణత సాధించి ప్రతిభ కనబరిచింది. అర్చన చిన్నప్పటినుండే చదువులో చురుకుగా ఉంటూ విద్యలో రాణిస్తూ ఉన్నది.రాయికల్ కేరళ విద్యాలయంలో విద్యను ప్రారంభించి,జగిత్యాల, కరీంనగర్ పట్టణాలలో ఇంటర్మీడియట్ వరకు విద్యను అభ్యసించి,రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించింది.అలాగే డిగ్రీలో నిజాం కాలేజీలో క్యాంపస్ సీటు సాధించి డిగ్రీ పూర్తి చేసింది.2016 ఉస్మానియా పీజీ ఎంట్రన్స్ టెస్ట్ లో రాష్ట్రస్థాయిలో 34వ ర్యాంక్ తో ఉస్మానియా క్యాంపస్ సీట్ సాధించి మాస్టర్ ఆఫ్ కామర్స్ లో ప్రథమ శ్రేణి మార్కులతో ఉత్తీర్ణత సాధించింది.అనంతరం ఐ.సి.ఏ.ఐ. ఇండియా ఇన్స్టిట్యూట్ ద్వారా చార్టెడ్ అకౌంట్ పూర్తి చేసి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది.ఈ సందర్భంగా గ్రామ,జిల్లా రాష్ట్ర,జాతీయ స్థాయిలో విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అర్చన ను గ్రామస్తులు అభినందించారు.



## జనాభా నియంత్రణ అవసరం

### - ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ నిస్సి క్రిస్టినా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి/ఎలిగేడు**

దేశంలో జనాభా నియంత్రణ చాలా అవసరమని, జనాభా పెరగడం వలన చాలా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ నిస్సి క్రిస్టినా తెలిపారు. గురువారం మండల కేంద్రమైన ఎలిగేడు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా డాక్టర్ నిస్సి క్రిస్టినా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభా పెరుగుట వలన నిరుద్యోగ సమస్య, భూ సమస్యలు, ఆహార సమస్య, నీటి సమస్య, ధరలు పెరుగుట ఇవన్నీ కూడా ఉత్పన్నమవుతాయి అన్నారు. జనాభా నియంత్రణకు ప్రస్తుత కాలంలో పురుషులకు వ్యాసక్తిమీ ఆపరేషన్, మహిళలకు ట్యూబెక్టమి లాప్రోస్కోపిక్ ఆపరేషన్ అందుబాటులో ఉన్నాయన్నారు. మనం ఇద్దరూ మనకి ఇద్దరూ సంతానం ఉంటే సంసారం కూడా చాలా చక్కగా ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. వివాహాలు తప్పనిసరిగా ఆడవారికి 18 సం, మగవారికి 21 సం, తప్పనిసరిగా ఉండాలని చట్టం చెబుతుందన్నారు. సంతానంలో మెలకువలు పాటించి బిడ్డ బిడ్డకు వ్యవధి మూడు సంవత్సరాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి

### - ఏవో ఉమాపతి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి/ఎలిగేడు**



రైతులకు ఎరువుల కొరత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎలిగేడు మండల వ్యవసాయ అధి కారి ఉమాపతి సూచించారు. గురు వారం మండలంలో ఎలిగేడు, ధూళికట్ట గ్రామాలలోని ఎరువుల దుకా ణాలను, సొసైటీలలో మండల ఏవో ఉమాపతి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్ లను గోదాంలోని ఎరువుల నిలువలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు కావలసిన ఎరువులు, అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యూరియా 2250, డీఏపీ 1220,కాంప్లెక్స్ 2650 ఎరువుల బస్తాలు అందుబాటులో ఉన్నాయన్నారు.అందరు డీలర్లు తప్పనిసరిగా లైసెన్సును కలిగి ఉండాలని ఎరువుల నియంత్రణ చట్టం 1985 నియమ నిబంధనలు పాటిస్తూ, పి ఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని వివరించారు.ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్ కార్డు వివరాలను సేకరించి మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆదేశించారు.

# చిన్నారులు, మహిళల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి..

## -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - అధికారులతో సమన్వయ సమావేశం - వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

చిన్నారులు, మహిళల ఆరోగ్య భద్రతకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం ప్రతి అంగన్వాడీ కేంద్రంలో వినూత్నంగా శుక్రవారం సభను నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. గురువారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభను చిన్నారులు, మహిళల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించాలని సూచించారు. ముందుగా మహిళలు, చిన్నారులు సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలి, ఆ సమస్యపై ఏ విధంగా స్పందించాలి అనేది ముందు తెలుసుకోవాలన్నారు. తల్లీ బిడ్డల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ద వహించాలని పేర్కొన్నారు. గర్భిణులు పోషకాహార లోపంతో బాధపడకుండా చూడాలని తెలిపారు. మాతాశిశు మరణాలు తగ్గడానికి పూర్తిగా నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ద వహిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. అధికారులు క్రమం తప్పకుండ అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలతోపాటు ప్రభుత్వ ఆసుపత్రిల్లో లో ప్రజలకు అందే మెరుగైన సేవలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు తగదని, దీన్ని పూర్తిగా తొలగించే ప్రయత్నం చేయాలని తెలిపారు. ఇలాంటి సమస్యలన పరిష్కారం కోసం ధృడ సంకల్పంతో శుక్రవారం సభ కార్యక్రమానికి రూపకల్పన చేశామన్నారు. మహిళల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కావాలంటే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శుక్రవారం సభ ద్వారా వారి పరిధిలోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటే



వాటిని పరిష్కరించడం సులభం అవుతుందని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, డెంగీ ఫీవర్ వంటి వ్యాధుల పై అప్రమత్తం గా ఉండాలని సూచించారు.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. మహిళాల సంపూర్ణ ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. గతంలో తాను యాదాద్రి జిల్లా లో కలెక్టర్ గా పని చేస్తున్నప్పుడు మహి ళలు చిన్నారులు ఎదుర్కొంటున్న సమస్యల నుండి పరిష్కా రాన్ని చూపేందుకు ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశామని పేర్కొన్నారు. మన జిల్లా లో కూడా ఈ కార్యక్రమాన్ని అధిక అధికారులంతా విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా అధికారులు ఈ సమావేశంలో పలు సూచనలు సలహాలు అందజేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు, సిపిఓ కొమురయ్య, జెడ్పి సీఈవో శ్రీనివాస్, డిపిఓ రవీందర్, డిఆర్డిఓ శ్రీధర్, జిల్లా వైద్యాధికారి సుజాత, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, పరిశ్రమల కేంద్రం జిఎం నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు





# భద్రత తో కూడిన ఉత్పత్తిని సాధించాలి

## -అడ్రియాల గనిని సందర్శించిన డిఎంఎస్ (మైనింగ్)

**సూర్య, సెంటినరీ కాలనీ**

భద్రత తో కూడిన ఉత్పత్తిని సాధించాలని సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ రీజియన్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ( మైనింగ్) ఎం.నాగేశ్వరరావు, డిడిఎంఎస్ ( మైనింగ్) బి.వెంకన్న అన్నారు. గురువారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని వారు సందర్శించారు. ఈ సందర్భంగా గని లోని 1వ సీమ్ ప్యానల్-3 లో చేస్తున్న సాల్వేజింగ్ పనులు, తీసుకుంటున్న భద్రత చర్యలపై సమీక్ష నిర్వహించి వివరాలను తెలుసుకున్నారు. ముందుగా వారికి ఏపీఏ జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వరరావు భద్రతాపరంగా తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. అనంతరం 3-సీమ్ పంచ్ ఎంట్రీని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రత తో కూడిన ఉత్పత్తిని సాధించాలని, అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని, అందుకు అనుగుణంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ బి.సీతారామం, ప్రాజెక్ట్ ఇంజనీర్ టీ.రఘురాం, ఎస్ఓఎమ్ కె.జనార్ధన్, భద్రతాధికారి ఎం.రమేష్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుపై దాడినీ తీవ్రంగా ఖండిస్తున్నాం

## - రాయికల్ ప్రెస్ క్లబ్ (జేఏసీ) అధ్యక్షులు వాసరి రవి

**సూర్య,రాయికల్**

వార్త కవరేజ్ కి వెళ్ళిన జర్నలిస్టుపై పోలీసులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాయికల్ ప్రెస్ క్లబ్ (జాయింట్ యాక్షన్ కమిటీ) అధ్యక్షులు వాసరి రవి అన్నారు.రాయికల్ పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయం ఎదురుగా గల రహదారిపై మండల వర్కింగ్ జర్నలిస్ట్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఇట్టి కార్యక్రమానికి స్థానిక మున్సిపల్ బిఆర్ఎస్ కౌన్సిలర్లు,నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా వార్త కవరేజ్ కి వెళ్ళిన పాత్రికేయులపై దాడి హేయనీయమైన చర్య అని అన్నారు. సమాజంలో నిరంతర శ్రామికులుగా పాత్రికేయులు పనిచేస్తున్నారని,వారి హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించడం సబబు కాదన్నారు.జర్నలిస్ట్ పై దాడి చేసిన పోలీసులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ కోశాధికారి మచ్చ శేఖర్,ఉపాధ్యక్షులు సాయికుమార్,శ్రీకర్, నరేందర్,రసూల్, పాత్రికేయులు ప్రవీణ్ మల్లేశం రామ్ పతి రావు,కిరణ్,కృష్ణారెడ్డి,శ్రీనివాస్,రాజేష్, షాకీర్,రషీద్,గంగాధర్,జితేందర్,మారుతి,మహేష్, బిఆర్ఎస్ కౌన్సిలర్లు కాంతారావు,శ్రీధర్ రెడ్డి, మహేష్ గౌడ్,మహేందర్, కో ఆప్షన్ సభ్యులు సోహెల్, పట్టణ యూత్ అధ్యక్షులు రామ్మూర్తి, నాయకులు ఎలిగేటి అనిల్ కుమార్,శ్రీరాముల సత్యనారాయణ.లింగం గౌడ్, బాబా, గణేష్, వినోద్, లక్ష్మణ్,మహేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# జనాభా నియంత్రణ పద్దతులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జనాభా నియంత్రణ పద్దతులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు. గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి అయ్యప్ప టెంపుల్ మీదుగా తిరిగి ప్రభుత్వ ఆసుపత్రికి వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ పద్ధతులపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సంబంధిత వైద్యాధికారులకు సూచించారు. అంతర అనే ఇంజెక్షన్ మహిళలు తీసుకుంటే 3 నెలల వరకు పిల్లలు పుట్టే అవకాశం ఉండదని, దీనివల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, ఈ ఇంజక్షన్లు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని, అవసరమైన వారు వీటిని వినియోగించుకోవాలని డీఎంహెచ్ఓ తెలిపారు. పిల్లలు పుట్టకుండా మగవారికి ఎన్.ఎస్.వి. ఆపరేషన్లను ఎన్టిపిసి ధన్వంత్రి ఆసుపత్రి ద్వారా మన జిల్లాలో నిర్వహిస్తున్నామని, ఆడవాళ్లకు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో పిల్లలు పుట్టకుండా ట్యూబెక్టమి ఆపరేషన్ నిర్వహిస్తున్నామని అన్నారు. తాత్కాలికంగా పిల్లలు పుట్టకుండా నిరోధ్ , ఐ పిల్ వాడకం పద్ధతులు ఉన్నాయని డీఎంహెచ్ఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిపిహెచ్ఓ డాక్టర్ అన్న ప్రసన్న, ప్రోగ్రాం అధికారి వి.వాణిశ్రీ, వైద్యాధికారులు డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ రామకృష్ణ, ఎం.ఎల్.హెచ్.పి లు డాక్టర్ అభినయ్, డాక్టర్ కీర్తన, స్టాటిస్టికల్ అధికారి సాలమ్మ, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, ఎంపిహెచ్ఓ టి.రాజేశం, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఎల్ఐసి సేవలు.

## - పెద్దపల్లి ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ప్రేమ్ సాగర్ రెడ్డి.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజలకు అందుబాటులో ఎల్ఐసి సేవలు అందిస్తున్నట్లు పెద్దపల్లి ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ప్రేమ్ సాగర్ రెడ్డి తెలిపారు. పెద్దపల్లి పట్టణం శ్రీచైతన్య కాలనీ చీకురాయి రోడ్డు నెంబర్- 2 లో దీక్ష అకాడమీ ఐఐటీ నీట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎల్ఐసి పాలసీదారుల సేవా కేంద్రాన్ని గురువారం బ్రాంచ్ మేనేజర్ ప్రేమ్ సాగర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్ఐసి పాలసీదారుల కోసం నిరంతరం కొత్త విధానాలతో పాలసీదారులకు అనుకూలంగా సేవలను అందిస్తూ ఇంటి వద్దకే డిజిటల్ సర్వీస్ విధానాన్ని ప్రోత్సహిస్తుందని అన్నారు. ఇలాంటి అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఏబిఎం అచ్యుతరావు, కౌన్సిలర్ ఎరుకల కల్పన రమేష్, సీనియర్ డెవలప్ మెంట్ అధికారి రాజశేఖర్, నిర్వాహకుడు కాసారపు అశోక్, ఎల్ఐసి ఏజెంట్లు పాల్గొన్నారు.

# ముంబై పోలీసుల అదుపులో కరీంనగర్ వ్యక్తి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కు ముంబై ఈస్ట్ రీజియన్ సైబర్ పోలీసుల రాక వారి వద్ద గత మార్చి నెలలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదైన కేసుకు సంబందించిన సాంకేతిక ఆధారాల అనుసారం కరీంనగర్ కు చెందిన బ్యాంకులో ఖాతా ఉన్నట్లు గుర్తించిన ముంబై పోలీసులు గురువారం కరీంనగర్ చేరుకొని ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కరీంనగర్ లోని ఒక ప్రముఖ ప్రైవేట్ బ్యాంకు లో మందాని ఇంపాడ్ పూర్ వెల్ఫేర్ ట్రస్ట్ పేరున బ్యాంకు ఖాతాను సెక్రటరీ , ట్రేసరీ వివిధ హోదాల్లో మొత్తం (07) ఏడుగురు సభ్యుల్వాన ఒకే ఖాతాను తెరిచిన నిందితులు. ఆ ఆధారాల ఆధారంగా కరీంనగర్ చేరుకున్న ముంబై ఈస్ట్ రీజియన్ సైబర్ క్రైమ్ పోలీసులు. ప్రస్తుతానికి సుభాష్ నగర్ కు చెందిన ఫరూక్ అహ్మద్ (40) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్న ముంబై పోలీసులు అతన్ని విచారిస్తున్నారని సమాచారం. ఈ కేసుతో సంబంధం ఉన్న ఇతర నిందితులు, మరో మహిళ పరారీలో వున్నారని సమాచారం.

# ఎస్సైని కలిసిన బంజారా నాయకులు

**సూర్య, రాయికల్**



రాయికల్ నూతన ఎస్సై టి.అశోక్ ను మండల బంజారా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాలవత్ సురేందర్ నాయక్,ఏఐబిఎస్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ తిరుపతి నాయక్, లంబాడీల ఐక్యవేదిక రాయికల్ మండలాధ్యక్షులు బానోతు రమేష్ నాయక్,బానోత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.